తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com


for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 314 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 29 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## పశుసంవర్ధక శాఖలో 4.5 కోట్ల భారీ కుంభకోణం

గుర్తించిన అధికారులు.. కేసు నమోదు సిద్ధమవుతున్న ఏసీబీ అధికారులు



2 లో..

## ఇంటర్ విద్యార్థులకు వన్ వే ఉచిత ప్రయాణానికి టీఎస్ఆర్టీసీ అనుమతి

విద్యార్థులు హాల్ టికెట్, బస్ పాస్ చూపించి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు



2 లో..

## ఉద్యోగాల్లో ఉండి కాలేజీలకు రాని డాక్టర్లపై వైద్య ఆరోగ్య శాఖ సీరియస్

విధుల నుంచి తొలిగించడానికి సిద్ధమవుతున్న ఆరోగ్య శాఖ



2 లో..

## కేటీఆర్ అనుచిత వాఖ్యలకు క్రిమినల్ కేసు పెడుతాం

కేటీఆర్ వ్యాఖ్యలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి : టీపీసీసీ ఉపాధ్యక్షులు బండ్రు శోభా రాణి డిమాండ్



2 లో..



# రేవంత్ VS కేటీఆర్

## కేటీఆర్ టార్గెట్ గా నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి

లోక్ సభ ఎన్నికల్లో ఒక్క సీటు గెలిచి చూపించూ కేటీఆర్ కు ఓపెన్ చాలెంజ్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

చేవెళ్ల జన జాతర సభలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ టార్గెట్ గా నిప్పులు చెరిగారు సీఎం రేవంత్ రెడ్డి. ముఖ్యంగా కేటీఆర్ పై ఓ రేంజ్ లో విరుచుకుపడ్డారు. వేదిక నుంచి కేటీఆర్ కు సవాల్ విసిరారు సీఎం రేవంత్ రెడ్డి.

2 లో..

## ఉత్తమ బాధ్యతలకు ప్రశంసా

### మేడారం జాతర కవరేజ్ లో భాగంగా గోలి దేవేందర్ కు సన్మానం

సన్మానిస్తూ ప్రశంషా పత్రం అందించిన మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ దేవేందర్ ను అభినందించిన తీన్మార్ దినపత్రిక యాజమాన్యం, ప్రతినిధులు



2లో..



రాష్ట్రంలో పర్యటించనున్న

## ప్రధానమంత్రి నరేంద్ర మోడి

ఈ మేరకు విడుదలైన ప్రధాని మోడీ తెలంగాణ షెడ్యూల్

.. వివరాలు 2లో




### పరకాల కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభం

ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎస్బిఐ చీఫ్ మేనేజర్ సతీష్

.. వివరాలు 2లో

### తెలంగాణలో కొనసాగుతున్న ఐఏఎస్ అధికారుల బదిలీలు

ఐదుగురు ఐఏఎస్ లను బదిలీ చేస్తూ సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ




తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో బదిలీలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మరో ఐదుగురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. మెదక్ కలెక్టర్‌గా

మిగతా 2 లో



2

### జమాతే ఇస్లామీపై ఐదేళ్ల పాటు నిషేధాన్ని పొడిగించిన కేంద్రం

దేశ భద్రతను ఎవరైనా బెదిరిస్తే కఠిన చర్యలు తప్పవు : అమిత్ షా

# పశుసంవర్ధక శాఖలో 4.5 కోట్ల భారీ కుంభకోణం

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (తీన్మార్ న్యూస్): పశుసంవర్ధక శాఖలో భారీ కుంభకోణం జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఈమేరకు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసేందుకు సిద్ధమయ్యారు. ఆవుల కొనుగోలు నిమిత్తం ప్రభుత్వ నిధుల నుండి రూ. 8.5 కోట్లను గత ప్రభుత్వం విడుదల చేసింది. అయితే ఆవులు అమ్మిన వ్యాపారులకు మాత్రం 4 కోట్ల రూపాయలు మాత్రమే అకౌంట్లో జమయ్యాయని అధికారులు గుర్తించారు. మిగిలిన 4.5 కోట్లు బినామీ అకౌంట్స్ కి ముఠా సభ్యులు మళ్ళించారని సమాచారం. కాగా దీనిపై రైతులు నిలదీయడంతో కోటిన్నర రూపాయలను ముఠా సభ్యులు తిరిగి ఇచ్చినట్లు తెలియవచ్చింది. తమకు ఇంకా మూడు కోట్ల రూపాయలు పశుసంవర్ధక శాఖ నుండి రావాలంటూ ఏసీబీకి పుంగనూరు ఆవుల రైతులు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# ఇంటర్ విద్యార్థులకు వన్ వే ఉచిత ప్రయాణానికి టీఎస్ఆర్టీసీ అనుమతి

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (తీన్మార్ న్యూస్): ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు బుధవారం ప్రారంభం కావడంతో రూట్ బస్ పాస్ ఉంటే పురుష విద్యార్థులకు వన్ వే ఉచిత ప్రయాణానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) అనుమతించింది. బస్ పాస్ ఉన్న విద్యార్థినులు హాల్ టికెట్ చూపించి ఈ సదుపాయాన్ని పొందాలని టీఎస్ ఆర్టీసీ ఒక ప్రకటనలో తెలిపింది. విద్యార్థులు తమ హాల్ టికెట్, రూట్ బస్ పాస్ చూపించి ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇది వారి ఇళ్ల నుంచి పరీక్షా కేంద్రాలకు మాత్రమే. ఒకవేళ మగ విద్యార్థికి రాయితీ బస్ పాస్ లేకపోతే వారి ప్రయాణానికి డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. పురుష విద్యార్థులకు ఏదైనా తేదీ/తేదీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ హాలిడే లేదా సాధారణ సెలవుదినం లేదా ఆదివారం ప్రకటించినప్పటికీ పై ఉచిత సదుపాయం చెల్లుబాటు అవుతుందని తెలిపింది. ఇక మహిళా విద్యార్థుల విషయానికొస్తే మహాలక్ష్మి పథకం కింద జీరో టికెట్లు జారీ చేయనున్నారు. వివరాలకు 9959226160 , 9959226154 నెంబర్లతో పాటు ఆయా బస్ స్టేషన్ లో సంప్రదించాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు (ఫిబ్రవరి 28) నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారయంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. మొదటి, రెండో సంవత్సరాలకు కలిపి మొత్తం 9,80,978 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో మొదటి సంవత్సరంలో 4,78,718 మంది విద్యార్థులు, రెండో సంవత్సరంలో 5,02,260 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,521 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రుతి ఓజా ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు.

# ఉద్యోగాల్లో ఉండి కాలేజీలకు రాని డాక్టర్లపై వైద్య ఆరోగ్య శాఖ సీరియస్

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పనిచేస్తున్న దాదాపు 112 మంది డాక్టర్లను తీసివేసేందుకు ప్రభుత్వం సిద్ధం అయ్యింది. ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నెలల కాలంగా విధులకు రాని డాక్టర్ల లిస్ట్ ను వైద్య ఆరోగ్య శాఖ సిద్ధం చేసింది. ఉద్యోగాల్లో ఉండి కాలేజీలకు రాకుండా, విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా ఉన్న డాక్టర్లను విధుల నుంచి తొలిగించాలని ఆరోగ్య శాఖ నిర్ణయించింది. డాక్టర్లు విధులకు హాజరు కాని కారణంగా అటు వైద్యవిద్యార్థులకు తరగతులు జరగకపోగా ఇటు అనుబంధ ఆసుపత్రుల్లో వైద్య సేవలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. టీచింగ్ హాస్పిటల్స్ కావడంతో రోగులకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతోంది. దవాఖానల్లో ఓపీ తక్కువగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో విధులకు డుమ్మా కొట్టిన 112 మంది డాక్టర్లను గుర్తించి నోటీసులు జారీ చేశారు. వారిని సర్వీస్ నుంచి టర్మినేట్ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. వారి స్థానంలో కాంట్రాక్ట్ రిక్రూట్మెంట్ వేసేందుకు కూడా అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు.

# కేటీఆర్ అనుచిత వాఖ్యలకు క్రిమినల్ కేసు పెడుతాం

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండ్రు శోభా రాణి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పుతో కేటీఆర్ చిన్న మెదడు చితికిపోయి మాట్లాడుతున్నారని సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ నేతలందరూ ఆసుపత్రిలో చూపించుకోవాలని దుయ్యబట్టారు. లంకె బిందెల్లాంటి రాష్ట్రాన్ని దివాళా తీసేలా చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో రాష్ట్ర ఖజానాని హరీష్ రావు ఖాళీ చేశారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకి విముక్తి లభించిందని పేర్కొన్నారు. ఆస్తుల చిట్టాని కేసీఆర్ కుటుంబం బయటపెట్టాలని కోరారు. కేటీఆర్ క్షమాపణ చెప్పకపోతే క్రిమినల్ కేసు పెడతామని ఆమె హెచ్చరించారు. ఇదిలావుండగా.. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసుకొని కేటీఆర్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం అభ్యర్థిగా రేవంత్ రెడ్డిని ముందే ప్రకటించి ఉంటే, కాంగ్రెస్ పార్టీకి కనీసం 30 సీట్లు కూడా వచ్చేవి కావని కుండబద్దలు కొట్టారు. అసలు రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రిలా మాట్లాడడం లేదని, అతని పాత బుద్ధులన్నీ మెల్లగా బయటకు వస్తున్నాయని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తామని స్వయంగా కాంగ్రెస్ వాళ్లే ఊహించలేకపోయారని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీపై ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డిలో రోషం పొడుచుకుని వస్తోందన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇటుకలతో కొడితే, తాము రాళ్లతో కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఎన్నికల ముందు అడ్డగోలు హామీలిచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఇప్పుడేం చేయాలో అర్థం కావడం లేదన్నారు. ఈ విధంగా వ్యాఖ్యలు చేయడంతో కేటీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణలో బదిలీలు కొనసాగుతున్న ఐఏఎస్ అధికారుల బదిలీలు

మొదటి పేజీ తరువాయి

రాహుల్ రాజ్, ఆదిలాబాద్ కలెక్టర్‌గా రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్‌గా స్నేహ శబరీశ్, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా బీహెచ్ సహదేవ్‌రావు, హైదరాబాద్ అదనపు కలెక్టర్‌గా హేమంత కేశవ పాటిల్ నియామకం అయ్యారు. దీనికి సంబందించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

# రేవంత్ vs కేటీఆర్

## కేటీఆర్ టార్గెట్ గా నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 28 (తీన్మార్ న్యూస్): చేవెళ్ల జన జాతర సభలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ టార్గెట్ గా నిప్పులు చెరిగారు సీఎం రేవంత్ రెడ్డి. ముఖ్యంగా కేటీఆర్ పై ఓ రేంజ్ లో విరుచుకుపడ్డారు. వేదిక నుంచి కేటీఆర్ కు సవాల్ విసిరారు సీఎం రేవంత్ రెడ్డి. లోక్ సభ ఎన్నికల్లో దమ్ముంటే ఒక్క సీటు గెలిచి చూపించు అని కేటీఆర్ కు ఓపెన్ చాలెంజ్ చేశారు సీఎం రేవంత్. ప్రభుత్వం కూలిపోతుంది అనే వాళ్ళపైనా సీరియస్ అయ్యారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అలా అనే వాళ్లను వేప చెట్టుకు కట్టేయాలని కాంగ్రెస్ కార్యకర్తలతో ఆవేశంగా చెప్పారు సీఎం రేవంత్. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కార్యకర్తల చెమట ఉంది. కార్యకర్తల త్యాగం ఎప్పటికీ మరిచిపోను. సెప్టెంబర్ 17న సోనియా ఇచ్చిన మాటను నెరవేరుస్తాం. ఏడాదిలో నిరుద్యోగ యువకులకు 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం. నిరుద్యోగులు ఉద్యోగం ఇస్తే మేం ప్రమాణ స్వీకారం చేశాం. విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తే బీఆర్ఎస్ నాయకులకు కడుపు మండుతోందా.. మార్చి 2న మరికొన్ని ఉద్యోగాల ప్రకటన చేస్తాం. త్వరలోనే మెగా డీఎస్సీ ప్రకటిస్తాం. ఇన్ని మంచి పనులు చేస్తుంటే కనీసం అభినందించరా.. కేసీఆర్ నువ్వు మనిషివా.. మానవ రూపంలో ఉన్న మృగానివామా. ప్రభుత్వం కూలిపోతుంది అనే వాళ్ళని వేపచెట్టుకు కట్టేయండి. కేటీఆర్.. దమ్ముంటే ఒక్క సీటు గెలిచి చూపెట్టు. అయ్య పేరు చెప్పుకొని నేను కుర్చీలో కూర్చోలేదు. అక్రమ కేసులు పెట్టినా కొట్లాడి కుర్చీలో కూర్చున్నా. కార్యకర్తలు భుజాలపై మోసినంత కాలం నన్ను, నా కుర్చీని ఎవరూ తాకలేరు. ఉన్న పేపర్లు, టీవీలు అన్నీ కేసీఆర్ చుట్టాలవే. మాకు ఏ ట్యూబ్ లు లేవు. మీ ట్యూబ్ లైట్స్ పగలగొడతాం. రాష్ట్రాన్ని పందికొక్కుల్లా దోచుకున్న మీ నుండి రాష్ట్రాన్ని ప్రజలు కాపాడుకున్నారు. సోనియా మాట శిలాశాసనం. మహాలక్ష్మి గ్రూపుల ద్వారా మహిళలను కోటీశ్వరులను చేస్తాం. ఏ ఆడబిడ్డ కంట్లో కన్నీళ్లు కారనివ్వం. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తాం. అర్హులైన వారికి పథకాలు ఇవ్వకపోతే అధికారులను అడగండి. ఒక్క టికెట్ రానివ్వను. కేటీఆర్ కి సవాల్ విసిరాను. కార్యకర్తలు కష్టపడి 14 సీట్లను గెలిపించాలి. కార్యకర్తలను సర్పంచ్ లుగా, వార్డు మెంబర్లుగా గెలిపించుకున్నప్పుడే మేం సక్సెస్ అయినట్టు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేస్తాం. నేను కార్యకర్తలకు నాయకుడిని. కార్యకర్తలను గెలిపించే బాధ్యత నాది. రోజుకు 18 గంటలు పని చేస్తున్నాం. మళ్ళీ నియోజకవర్గాలకు వస్తాను. కార్యకర్తలు ఏం కోరుకుంటున్నారో వింటాను. గుజరాత్ మోడల్ అంటే ఇళ్లను తగలపెట్టడమా.. గుజరాత్ మోడల్ అంటే రైతులను కాల్చి చంపడమా.. గుజరాత్ మోడల్ అంటే పెట్టుబడిదారులను బెదిరించి గుజరాత్ కి తీసుకెళ్లడమా.. గుజరాత్ మోడల్ అంటే మాటవినని వాళ్ళని జైల్లో పెట్టడమా.. కేసీఆర్, మోదీ అల్లం బెల్లంలాగా అలయ్ బలయ్ చేసుకున్నారు. కేసీఆర్ ఇంటి పెద్ద మోదీనే. బీఆర్ఎస్, బీజేపీ నేతలు చీకట్లో కలిసి ఉంటున్నారు. పొద్దునేమో తిట్టుకున్నట్టు ఉంటున్నారు. ఇక్కడి బీజేపీ నాయకుడు మనిషి మంచోడే. కానీ ఆయన పార్టీ మంచిది కాదు. ఏదో ఆశించి బీజేపీలోకి వెళ్ళానని ఆయనే అన్నారు అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# రాష్ట్రంలో పర్యటించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 28 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో అన్ని రాజకీయ పార్టీలు ప్రజల్లోకి వెళుతున్నాయి. బహిరంగ సభలు, ర్యాలీలు, యాత్రలు చేస్తున్నాయి. రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ స్థానాలు దక్కించుకోవడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ నేతలు ప్రచార జోరును పెంచారు. రాష్ట్ర నేతలతోపాటు జాతీయ నేతలు కూడా ప్రచారంలో పాల్గొంటున్నారు. తాజాగా, ప్రధాని నరేంద్ర మోడీ కూడా తెలంగాణ ఎన్నికల ప్రచారంలో దిగుతున్నారు. ఇప్పటికే ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ నినాదంతో రాష్ట్రంలో విజయ సంకల్ప యాత్రలు చేస్తోంది బీజేపీ. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 17 సీట్లు గెలవడమే లక్ష్యంగా ప్రచారంలో జోరు సాగిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో పర్యటించనున్నారు. మార్చి 4,5 తేదీల్లో తెలంగాణలో పర్యటించనున్నారు ప్రధాని మోడీ. ఆదిలాబాద్, సంగారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం పలు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు ఆదిలాబాద్ లో బహిరంగ సభలో పాల్గొననున్నారు. మోడీ పర్యటన ఉండటంతో మార్చి 4వ తేదీన రాష్ట్రంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటన రద్దయింది.

**ప్రధాని మోడీ తెలంగాణ షెడ్యూల్:**

మార్చి 4న ఆదిలాబాద్‌లో పర్యటించనున్నారు ప్రధాని మోడీ. ఆదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అదే రోజున ఆదిలాబాద్ బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం రాజ్‌భవన్‌లో బస చేయనున్నారు ప్రధాని మోడీ. ఇక, మార్చి 5న సంగారెడ్డిలో పర్యటించనున్నా ప్రధాని మోడీ. సంగారెడ్డిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల అనంతరం బహిరంగసభలో ప్రధాని మోడీ ప్రసంగిస్తారు.

కాగా, రాష్ట్రంలో బీజేపీ విజయ సంకల్ప యాత్రలు జోరుగా సాగుతున్నాయి. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు కాంగ్రెస్ కుంభకోణాలు, బీఆర్ఎస్ వైఫల్యాలను బీజేపీ నేతలు ప్రజలకు తెలియజేస్తున్నారు. 17 పార్లమెంట్ నియోజకవర్గాలు, 114 అసెంబ్లీ సెగ్మెంట్లలో 5,500 కిలోమీటర్ల మేర యాత్రలు సాగనున్నాయి. 106 సమావేశాలు, 102 రోడ్ షోలు ఇతర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# పరకాల కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభం





పరకాల,ఫిబ్రవరి 28, (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణ కేంద్రంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) ఆధ్వర్యంలో వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ (విడ్స్) ద్వారా ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాన్ని పరకాల చీఫ్ మేనేజర్ సతీష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం యొక్క ఉద్దేశం ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాను కలిగి ఉండడం, ఆర్థిక విషయాల పట్ల క్రమశిక్షణను అలవర్చుకోవడం, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా అవగాహన కల్పించడం, అధిక వడ్డీ చెల్లించకుండా జాగ్రత్త పడడం, మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, మరియు ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్, మరియు బ్యాంకు ఖాతా యొక్క వివరాలను అపరిచిత వ్యక్తులకు చెప్పకుండా ఉండడం కోసం ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఈ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం అవగాహన కల్పిస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రజలకు ఏవైనా బ్యాంకుల ద్వారా వచ్చే ఇన్సూరెన్స్ ల పట్ల తెలుసుకోవాలంటే ఈ కేంద్రాన్ని ఉదయం తొమ్మిదిన్నర గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కేంద్రం నిర్వాహకుల ఫోన్ నెంబర్ 7288037313 ఫోన్ చేసి సలహాలు సూచనలు తెలుసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారెపల్లి క్రాంతి కుమార్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్, మారపల్లి విజయ్, ఎండి రేష్మ మరియు స్థానికులు సుష్మిత, సునీత, సుధాకర్, రాజు లు పాల్గొన్నారు.




# ఉత్తమ బాధ్యతలకు ప్రశంసా

ములుగు, ఫిబ్రవరి 28 (తీన్మార్ న్యూస్): శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర 2024 విజయవంతం ఐన సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో మీడియా ప్రతినిధులతో గెట్ టు గెదర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతరలో తీన్మార్ తెలుగు దినపత్రిక ద్వారా 2024 మేడారం జాతరలో వార్త కవరేజ్ లో తీన్మార్ తెలుగు దినపత్రిక ప్రతినిధి బాధ్యతలను ఉత్తమంగా నిర్వర్తించినందుకు గాను పత్రికా ప్రతినిధి ములుగు జిల్లా ఇంచెంచెర్వు పల్లి వాస్తవ్యుడు ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోలి దేవేందర్ ను తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మరియు జిల్లా ఎస్పీ లు వారి చేతులు మీదుగా సన్మానించడం జరిగింది. అనంతరం చిరు బహుమానంతో పాటు ప్రశంషా పత్రాన్ని కూడా ప్రతిభకు గుర్తుగా అందించడం జరిగింది. ఈ నేపథ్యంలో తీన్మార్ తెలుగు దినపత్రిక యాజమాన్యం మరియు ప్రతినిధులు అభినందనలు తెలియచేయడం జరిగింది.

# ఉన్నత విద్యాసంస్థల్లో 'మేరా పెహ్లా ఓటు దేశ్ కే లియే' నిర్వహించనున్న కేంద్రం

## పెద్దఎత్తున ఓటు వినియోగానికి ప్రధాని మోదీ పిలుపు




న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28 (తీన్మార్ న్యూస్): ఎన్నికల్లో యువత సార్వత్రిక భాగస్వామ్యాన్ని నిర్ధారించేందుకు ప్రభుత్వం నేటి నుంచి దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థల్లో 'మేరా పెహ్లా ఓటు దేశ్ కే లియే' నిర్వహించనుంది. యువ ఓటర్లను బయటకు వచ్చి ఓటు వేయమని ప్రోత్సహించడం మరియు దేశం యొక్క పెద్ద మేలు కోసం ఓటు వేయడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ చొరవ యొక్క ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమం మార్చి 6వ తేదీ వరకు కొనసాగనుంది. దేశంలోని యువత తమ గళాన్ని వినిపించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కోరారు. దేశంలోని యువతకు, తొలిసారిగా ఓటు వేసిన ఓటర్లకు తమ ఓటు హక్కును పెద్దఎత్తున వినియోగించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుని ఆయన హైలైట్ చేశారు. యువశక్తిని పెంపొందించేందుకు దేశంలోని అన్ని ఉన్నత విద్యాసంస్థలు తమ క్యాంపస్‌లలో సమగ్ర ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తాను ఆదేశించినట్లు ప్రధాన్ తెలియజేశారు. ఈ చొరవ ఎన్నికల ప్రాముఖ్యతను మరియు ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఓటు వేయడం యొక్క గర్వాన్ని సూచిస్తుంది.

# జమాతే ఇస్లామీపై ఐదేళ్ల పాటు నిషేధాన్ని పొడిగించిన కేంద్రం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28 (తీన్మార్ న్యూస్): జమ్మూకశ్మీర్‌లోని జమాతే ఇస్లామీపై కేంద్రం ఐదేళ్ల పాటు నిషేధాన్ని పొడిగించింది. ఈ సంస్థను మొదటిసారిగా 28 ఫిబ్రవరి 2019న చట్టవిరుద్ధమైన సంఘంగా ప్రకటించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, ఉగ్రవాదం మరియు వేర్పాటువాదానికి వ్యతిరేకంగా ప్రధాని నరేంద్ర మోదీ సహనం లేని విధానాన్ని అనుసరిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దేశ భద్రత, సమగ్రత, సార్వభౌమత్వానికి వ్యతిరేకంగా ఈ సంస్థ తన కార్యకలాపాలను కొనసాగిస్తోందని ఆయన అన్నారు. దేశ భద్రతను ఎవరైనా బెదిరిస్తే కఠిన చర్యలు తప్పవని అమిత్ షా అన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# సైన్సుకు దేశంలో గడ్డుకాలం!

భారత ప్రభుత్వం వారి డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మూడు ముఖ్యమైన సైన్స్ అకాడెమీలకు నిధులు సమకూరుస్తుంది. అవి 1. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడెమీ (ఐఎన్ఎస్ఎ) 2. నేషనల్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా (ఎన్ఎఎస్ఐ) 3. ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (ఐఎఎస్) ఈ మూడూ స్వయం ప్రతిపత్తి గల సంస్థలు. ఈ దేశ ప్రజలకు ఉపయోగకరమైన పరిశోధనలు చేయడం వీటి ధ్యేయం! అంతేకాదు, దేశంలో ఉత్తమ పరిశోధనలు చేస్తూ, సమాజానికి మేలు చేస్తున్న శాస్త్రజ్ఞుల్ని గుర్తించడం, వారికి అవార్డులు ప్రకటించి ప్రోత్సహించడం వీటి ఉద్దేశం. ఇందులో మూడవది ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (ఐఎఎస్) అవార్డులు ప్రకటించదు. కాని, మొదటి రెండు దేశ వ్యాప్తంగా శాస్త్ర, సాంకేతిక, విద్య, ఆరోగ్య రంగాలలో కొన్ని వందల సంఖ్యలో ప్రతి యేటా అవార్డులు ప్రకటిస్తోంది. పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాల సిలబస్ లోంచి వైజ్ఞానిక విషయాలు, చారిత్రక అంశాలు తొలగించి తమ హిందూత్వ ఎజెండాను అమలు పరచాలనుకుంటున్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 'విజ్ఞాన్ ప్రసార్' లాంటి గొప్ప వైజ్ఞానిక సంస్థను కూడా మూసేసింది. అంటే వైజ్ఞానిక స్పృహకు దేశంలో తలుపులు మూసేసింది. వీటన్నిటిని ప్రారంభించి, ప్రోత్సహించింది భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గనక, ఆయనపై వున్న వ్యక్తిగత కక్ష కారణంగానే వైజ్ఞానిక సంస్థలు మూసివేయడం, వాటికి ప్రతి యేటా ఇవ్వాల్సిన నిధులు అందివ్వక పోవడం చేస్తున్నారేమో ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ మ్యూజియం పేరు మార్చి పి.ఎం. మ్యూజియం అని ప్రకటించడం మనకు తెలుసు. ఎలాగైనా సరే ఎక్కడా నెహ్రూ పేరు వినపించకుండా చేయాలని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్టుగా వుంది. ఇంతటితో ఆగకుండా ప్రతి యేటా శాస్త్రవేత్తలకు ఇచ్చే అవార్డులను కూడా రద్దు చేసింది. 2022లో సుమారు 300 సైన్స్ అవార్డులను రద్దు చేసిన శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ, ఈ సంవత్సరం మరో ముందడుగు వేసి, 92 సైన్స్ అవార్డుల్ని రద్దు చేసింది. ఇలాంటి విషయాలకు పత్రికలు, మీడియా విస్తృత ప్రచారమివ్వవు. అందువల్ల సామాన్య జనానికి విషయాలు తెలియవు. కేంద్ర ప్రభుత్వ నిధులు అందుకుంటున్న అకాడెమీలు ఇచ్చే అవార్డులు ఇకపై కొనసాగించరాదని ఈ ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం భావించింది. యువ శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, లెక్చరర్లు, జాతీయ అంతర్జాతీయ స్థాయి కలిగిన సైంటిస్టల కోసం వివిధ స్థాయిల్లో ఇస్తున్న పలు రకాల అవార్డులన్నీ ఇప్పుడు రద్దయిపోయాయి. తమకు దక్కాల్సిన గుర్తింపుల్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినందుకు వివిధ పరిశోధనాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో పని చేసే శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు అందరూ ఆందోళన పడడం, పెద్ద ఎత్తున తమ నిరసనలు తెలియజేయడం మామూలే! అయితే ఈ కేంద్ర ప్రభుత్వానికి ఎప్పుడు ఏ విషయంలో చీమ కుట్టింది గనుకా? గతంలో పద్మశ్రీలు, పద్మభూషణ్‌లు, సాహిత్య అకాడెమీ అవార్డుల్ని (అవార్డు వాపసీ) ప్రస్తుత ప్రభుత్వానికి తిప్పి కొట్టినప్పుడే ఈ ప్రభుత్వం సిగ్గు పడలేదు. ఇక ఇప్పుడు పడాలని ఎందుకు అనుకుంటుందీ? ఇక మిగిలింది ఒక్కటే ఈ దేశంలో విజ్ఞాన శాస్త్రం ఎవరూ చదవకూడదు అని చట్టం తీసుకు రావడమే! ఇంత చేసిన వారు ఇక ముందు అది కూడా చేయరని నమ్మకమేమిటి? మన కేంద్ర ప్రభుత్వంపై మనకు తప్పకుండా నమ్మకముండాలి. కాబట్టి, వారు సులభంగానే ఈ కింది చట్టాలు తేగలరు.

1. దేశంలో ప్రశ్న బతికి వుండకూడదు. 2. దేశంలో వైజ్ఞానిక స్పృహ వుండకూడదు. 3. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పేరెత్తితే ఇకపై కఠిన శిక్షలు. 4. గత జ్ఞాపకాలు ఎవరికీ వుండకూడదు. ఎవరూ గత చరిత్రను తవ్వి తీయకూడదు. 5. ప్రభుత్వం వారి 'మన్ కి బాత్' మాత్రమే విని చెవులు ఊపుతూ వుండాలి. 6. దేశంలో మేం ప్రజాస్వామ్యాన్ని గొప్పగా బతకనిస్తున్నాం అని మన దేశ నాయకులు విదేశాల్లో చెప్పి వస్తుంటారు. వాటిని విని నోరు మెదపకూడదు. గమ్మున కూర్చోవాలి. 7. మైనారిటీలను స్వంత బిడ్డల్లా చూసుకుంటున్నామని అంతర్జాతీయ వేదికల మీద మన నాయకులు ప్రసంగించి వస్తారు. మనమిక్కడ చప్పట్లు చరుస్తుండాలి. 8. బేటీ బచావో బేటీ పడావో నినాదాన్ని ప్రతి ఊర్లో సందు గొందుల్లో గొంతెత్తి నినదించాలి. 9. దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున మహిళా క్రీడాకారుల మీద దౌర్జన్యం చేశారని తెలిసినా నోరు విప్పకూడదు.

10. అమెరికా పర్యటనలో వైట్ హౌజ్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో భారత దేశంలో జరుగుతున్న హిందూత్వ అఘాయిత్యాల మీద, గుజరాత్ మానవ హననం మీద, జాతి వివక్ష మీద, అసమర్థ పాలన మీద విలేకరులు సంధించిన కేవలం రెండు ప్రశ్నలకు కూడా సమాధానమివ్వకుండా 'ప్రజాస్వామ్యం మా డిఎన్ఎలో వుందని' మన ప్రధాన నాయకుడు పిట్టకథ చెప్పి వచ్చిన అంశాన్ని ఎక్కడా ప్రస్తావించగూడదు. 11. వాషింగ్టన్ డిసి ప్రధాన వీధుల్లో భారత దేశంలోని కేంద్ర ప్రభుత్వం మీద అక్కడి జనం విమర్శలు గుప్పిస్తుంటే మన ప్రధాన నాయకుడు నోరు మెదపకుండా నవ్వుతూ ఏడుపు మొహం వేసుకొని రాలేదా? 12. భారత దేశంలో ప్రస్తుత హోం మంత్రి ఒక జడ్జిని చంపించిన క్రిమినల్ అని వాషింగ్టన్ వీధుల్లో తమ అధ్యక్షుడు బైడెన్‌కు వినపడేంతగా మైకులు పగిలేట్లు వక్తలు ఉద్రేకంతో ఉపన్యసిస్తుంటే దేశం వెలిగిపోతోందని.. మనమిక్కడ మన్నుదిన్న పాముల్లా పడి వుండాలా? వద్దా? వుండాల్సిందే కదా? 13. మాజీ అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ఒక ఇంటర్వ్యూలో భారత ప్రధానిని ఉద్దేశించి సంధించిన ప్రశ్నలు వినిపించినా వినపడనట్లే నవ్వుతూ చెయ్యి ఊపుతూ ఆయన గారు అక్కడ తిరగలేదా? అంత పెద్ద స్థాయిలో వున్న వారికి లేని సిగ్గు సామాన్య మానవులం మనకు ఎందుకబ్బా? పట్టించుకోవద్దు కదా? మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలి. మన చర్మాన్ని మనమే మందంగా తయారు చేసుకోవాలి? తప్పదు మరి భారత ప్రధాని పర్యటనపై స్పందిస్తూ ముగ్గురు ప్రతిభావంతులైన ప్రముఖ అమెరికా సెనెటర్లు చెప్పిన విషయాలు చూద్దాం. ఇందులో మొదటి ఇద్దరు మహిళలు. చాలా తీవ్రమైన పదజాలంతో నేటి భారత ప్రభుత్వం పట్ల తమ అసహనాన్ని, ఆగ్రహాన్ని వెలిబుచ్చారు.

# విచ్చలవిడిగా కలప అక్రమ రవాణా!



- అక్రమంగా ఇటుక బట్టీలకు తరలింపు
- వాల్టాకు తూట్లు పొడుస్తున్న అక్రమార్కులు
- మామూళ్ల మత్తులో అధికారులు
- సినిమా సెట్టింగ్‌ను తలపించేలా ఇటుక బట్టీలలో కలప
- అక్రమ కలపకు అడ్డేది..?
- జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటారా...చూడాలి
- విలేఖరులు, ఫారెస్ట్ ఆఫీసర్ వచ్చి కలప రవాణాపై వివరాలు అడుక్కోవాలి
- మొక్కలను పెంచడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయిలు
- వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారి ప్రశాంత్ రెడ్డి

దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): వాతావరణం కలుషితం కాకుండా మానావళిని కాపాడుతున్న పచ్చని చెట్లను విచ్చలవిడిగా నరికివేస్తున్నారు. యథేచ్ఛగా కలపను తరలిస్తున్నారు. వేసవిలో నీడనిచ్చే చెట్లు కనుమరుగు అవుతున్నాయని మండలం ప్రజలు ఆరోపిస్తున్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలంలో ప్రతి రోజూ ఇటుక బట్టీలకు టన్నులకొద్దీ కలప తరలించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు.ఏ మాత్రం భయం లేకుండా ట్రాక్టర్‌లు, బొలెరో వాహనాలు, లారీలు కలప తరలిస్తున్నా అధికారులు పట్టించు కున్న పాపాన పోలేదని సమీప గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. వాల్టా చట్టానికి తూట్లు పొడిచి వ్యాపారాలు చేస్తున్నారంటే అధికారులు ఏ మేరకు వ్యాపారులతో లాలూచి పడ్డారో అర్థం చేసుకోవచ్చు. ప్రతి రోజు రోడ్డు మార్గాల్లో కలప తరలుతోంది. చీకటి, పగలు తేడా లేకుండా కలప తరలిస్తున్నారు. చేయి తడిపితే ఎటు వంటి ఇబ్బంది ఉండదని, లేనిపక్షంలో వేలకు వేలు అపరాధ రుసుం వేసి చేస్తున్నారని అంటున్నారు. విపరీతంగా చెట్లు నరికివేయడంతో వాతావరణ సమతుల్యం దెబ్బతిని వర్షాలు కురవక కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముంటుందని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు. అడవులు కనుమరుగు అవడంతో వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చెట్ల నరికివేతను అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు. మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదం అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది. అడవులను రక్షించడంతో పాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వాల్టా చట్టం రూపొందించింది. చెట్లను నరికి వేయాలంటే అటవీశాఖ, రెవెన్యూ శాఖ సంబంధిత గ్రామ పంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. కానీ ఇది ఎక్కడా అమలు కావడం లేదు. దీంతో అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను, గుట్టలను అడవులలో ఉన్నటువంటి చెట్లను నరికి వేస్తూ ఇటుక బట్టీలకు యథేచ్ఛగా తరలిస్తున్నారు. వన సంపద సంరక్షణ కోసం తీసుకువచ్చిన వాల్టా చట్టం అధికారులు నిర్లక్ష్యంతో నీరుగారుతోంది. నెలవారీ మామూళ్ళ కి అలవాటు పడ్డ అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరించడంతో కలప రవాణా వ్యాపారులు ఆడిందే ఆట పాడిందే పాట లాగా తమ దందాను మూడు పూలు ఆరు కాయలు లాగా కొనసాగిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయని మండలం ప్రజలు, ప్రకృతి ప్రియులు, మేధావులు అంటున్నారు.







### ఊళ్లలోకి జంతువులు

చెట్లను నరికివేయడం, అడవులను ధ్వంసం చేస్తుండటంతో జంతువులు ఆసరా కోల్పోయి ఊళ్లలోకి వస్తున్నాయి. నిత్యం చిరుతలు, ఎలుగుబంట్లు ఊళ్లలో సంచరిస్తున్న విషయాలు పత్రికల్లో చూస్తూనే ఉన్నాం. ఇక జింకలు, దుప్పిలు, నెమళ్లు మేత కోసం పంటపొలాలవైపు వస్తున్నాయి. అడవులు నాశనం చేయడంతోనే ఈ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఆధునిక యంత్రాలను వినియోగించే గుట్టుచప్పుడు కాకుండా చెట్లను నరికి వేస్తూ వాహనాల్లో తరలిస్తున్నారు.

కలప అక్రమ రవాణాపై "తీన్మార్ న్యూస్" ఫోన్ ద్వారా వివరణ అడగగా జిల్లా ఫారెస్ట్ ఆఫీసుకు వచ్చి పూర్తి వివరాలు కడుక్కోవాలి

### కలప రవాణాపై విచారించి...చర్యలు తీసుకుంటాం



**వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారి ప్రశాంత్ రెడ్డి**

ప్రతి రోజూ ట్రాక్టర్లు, లారీల ద్వారా కలప తరలుతోందనే విషయం తెలియదు. వనపర్తి జిల్లా మదనాపురం, కొత్తకోట, ఆత్మకూర్, అమరచింత మండలం కలప నరికివేయకుండా చర్యలు తీసుకుంటాం. అనుమతులు లేకుండా అక్రమంగా కలప నరకడం, తరలించడం వంటివాటిని అరికడతాం. పట్టుబడిన వారిపై చర్యలు తీసుకుంటాం. సంబంధిత ప్రాంతాలలో నిఘా ఉంచుతాం. ఇటుక బట్టీల్లో దాడులు చేసి చర్యలు చేపడతాం.

**- జిల్లా ఫారెస్ట్ అధికారి ప్రశాంత్ రెడ్డి**

### కాసులు కురిపిస్తున్న దందా

వేప, తుమ్మ చెట్లను సైతం అక్రమార్కులు వదలడం లేదు. పంట చేలు గుట్టల ప్రాంతాలోని చెట్లు,రోడ్డుకు ఇరువైపులా పెరిగిన వృక్షాలు నేలకులుస్తున్నారు. కలప వ్యాపారులు తక్కువ ధరకు చెట్లను కొనుగోలు చేస్తున్నారు. వాటిని నరికి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ క్వింటాళ్ల చొప్పున అమ్ముకుంటున్నారు. చెట్ల నరికివేత పై అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కలపను అధిక ధరలకు విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

### దళారులపై చర్యలు తీసుకోవాలి

మొక్కలను పెంచడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయిలు కేటాయిస్తూ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది. చెట్లు నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రజలకు చెట్టు యొక్క ఆవశ్యకతను వివరించాలి. చెట్లను నరికివేసిన కారణంగా భవిష్యత్తులో మరిన్ని కరువు కాటకాలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా చెట్లను సంరక్షించాలి.

# ప్రభుత్వ ఆదాయానికి గండి

- పలు శాఖల అధికారులను మోసం చేస్తూ ఇష్టానుసారంగా ఇసుక తరలింపు
- పానగల్ రోడ్డు ఈదుల చెరువులో ఇష్టానుసారంగా ఇసుక దందా
- ఈదుల చెరువుకు పులిస్టాప్ పడేదేప్పుడు





వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈదుల చెరువులో ఇష్టానుసారంగా ఇసుక మాఫియాకు తెర లేపారు. పలు శాఖల అధికారులను మోసం చేస్తూ, ఇష్టానుసారంగా ఇసుకను రీసైకిలింగ్ చేస్తున్నారు. అర్ధరాత్రి వేళలో 8 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు ఒక్కొక్కరు పదుల ట్రిప్పుల ఇసుకను అధికారుల కళ్ళు కప్పి తరలిస్తున్నారు. ఈదుల చెరువు చుట్టూ ప్రాంతంలోని వెలసిన వందల ట్రాక్టర్ల ఇసుక డంపింగ్ లు. కొత్త ప్రభుత్వం వచ్చి రెండు నెలలు ముగిసేసారికి ఇసుక మాఫియా దళారీలపై ఉక్కు పాదం మోపింది, కానీ ఈదుల చెరువులో ఇసుకకు పులిస్టాప్ పడేది ఎప్పుడో ఎదురు చూడాలి. చెరువులోని ఇసుకను అక్రమంగా తరలించడం వలన చెరువులో ఉన్నటువంటి పంట పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు.

# ఘనంగా జర్నలిస్టు జన్మదిన వేడుకలు



రామన్నపేట, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండల జర్నలిస్టు, శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ లవణం ఉపేందర్ జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కణతాల శశిధర్ రెడ్డి, ఎండి తఖియోద్దిన్, కొండ మల్లేశం గౌడ్, శివరాత్రి రమేష్, జినుకల శ్రీనివాస్, కుకుడాల మహేందర్ రెడ్డి, నాయకులు కూనూరు ముత్తయ్య, పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు





రామన్నపేట, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): ప్రపంచ టైలర్స్ డే వేడుకలను బుధవారం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై మల్లయ్య పాల్గొని కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హేవే జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి టైలర్స్ అసోసియేషన్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. టైలర్ అసోసియేషన్ నాయకులు సీఐ ఎస్ఐలతో పాటు పలువురు ప్రముఖులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పున్న జగన్మోహన్, బడుగు రమేష్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, కందుల హనుమంతు, గాది నరేందర్, పున్న వెంకటేష్, టైలర్ అసోసియేషన్ నాయకులు ఎండి నజీర్, సంగిశెట్టి వేణుగోపాల్, షేక్ షబ్బీర్, పిట్టల శ్రీను, ఎండి ఆతిక్ బాబా, వర్కింగ్ ప్రెసిడెంట్, పిట్టల శ్రీనివాస్, ఏలూరి రవి, చెరుకు సాయికుమార్, ఎండి తప్రెజ్, కిషన్, ఏలూరి కుమార్, తదతరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఉచిత కరెంటు హామీల అమలుపై హర్షం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్**



టేక్మాల్, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి కాకముందే నాలుగు హామీలు నెరవేర్చడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పకుండా ఉచిత హామీలను అమలు చేస్తు వస్తుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నిన్న 500 లకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు హమిల ఫైలుపై సంతకం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలు ఒక్కోటి అమలు చేస్తున్నందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మరియు దామోదర రాజనర్సింహ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వనపర్తి పీర్లగుంటపై నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లు

**– వాళ్ళకి వాసులకు మంచినీళ్లు సదుపాయం కరువు**



వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం పేదవారికి నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసించే వారికి త్రాగడానికి మంచి నీళు సౌకర్యం కల్పించాలని తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ అధ్యక్షులు ఎంఏ.ఖాదర్ పాష డిమాండ్ చేశారు. వనపర్తి పీర్లగుట్టపై నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ వాసులకు మంచి నీళ్లు అందించే బోరు మోటర్లు చెడిపోయి గత 15 రోజుల నుంచి నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు మాత్రం అప్పుడప్పుడు ట్రాక్టర్లతో నీళ్లు అందిస్తున్న అది కూడా ప్రమాద కరమైన పీర్లగుట్ట దారిలో వెళ్లలేక అనేక అవస్థలు ఎదుర్కోవాల్సి పరిస్థితులు వస్తున్నాయని వీటి అన్నిటికీ అధికారులు శాశ్వత పరిష్కారం అందించి కాలనీవాసుల నీటి కష్టాలను తీర్చాలని ఎంఏ.ఖాదర్ పాష ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



నీళ్ళ కోసం ఇబ్బందులు పడుతున్న దృశ్యం

# జర్నలిజం లో గోల్డ్ మెడల్

**– సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణ**

**– తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై చేతుల మీదుగా జర్నలిజంలో పీహెచ్ డి పట్టా**

**– గోల్డ్ మెడల్ అందుకున్న సూర్యాపేట జిల్లా వాసి**



గరిడేపల్లి, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): సూర్యాపేటకు జిల్లా, నేరేడుచర్ల మండలం, ముకుందాపురం గ్రామానికి చెందిన సీనియర్ ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణ జర్నలిజం లో గోల్డ్ మెడల్ సాధించారు. బుధవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ 16 వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై చేతుల మీదుగా జర్నలిజం విభాగంలో పిహెచ్ డి పట్టా, గోల్డ్ మెడల్ అందుకున్నారు. 'తెలుగు న్యూస్ చానల్స్ లో ఉదయం ప్రసారమయ్యే రాజకీయ చర్చలు - ఒక అధ్యయనం' అన్న టాపిక్ పై బంటు కృష్ణ పరిశోధన పూర్తి చేశారు. 2016-17 సంవత్సరానికి గాను పి హెచ్. డి జర్నలిజం విభాగంలో యూనివర్సిటీ టాపర్ గా నిలవడంతో కృష్ణను గోల్డ్ మెడల్ వరించింది. తనకు గోల్డ్ మెడల్ రావడానికి సహకరించిన పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ తంగేడ కిషన్ రావు కు, రిజిస్ట్రారు ఆచార్య బట్టు రమేష్ కుమార్ కు, గైడ్ కడియాల సుధీర్ కుమార్ కు విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి, మిత్రులు, బంధువులకు ఈ సందర్భంగా బంటు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కు అనుబంధం- టీయూడబ్ల్యూజే ఐజేయు) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. జర్నలిజంలో బంగారు పతకం సాధించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్న సూర్యాపేట ముద్దుబిడ్డ డాక్టర్ బంటు కృష్ణను తోటి జర్నలిస్టులు, పలువురు అధికారులు, రాజకీయ నాయకులు, టియుడబ్ల్యూజే ఐజేయు నాయకులు, హితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులు, కవులు, రచయితలు, కార్టూనిస్టులు, యూనివర్సిటీ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, నేరేడుచర్ల మండలం ముకుందాపురం గ్రామస్తులు, క్లాస్ మేట్స్ అభినందనలు, ఆశీస్సులు శుభాకాంక్షలు తో ముంచెత్తారు.

# సివి రామన్ జయంతి సందర్భంగా సైన్స్ డే

**– పురస్కరించుకొని విద్యార్థులకు బహుమతులు అందజేత**




నేరేడుచర్ల, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలం లో సైన్స్ డే సందర్భంగా పలు పాఠశాలలో నిర్వహించారు. విజ్ఞానంతోనే విద్యార్థులకు భవిష్యత్తు పెంచికల్దిన్నే నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సివి రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ పట్ల అవగాహన కోసం ప్రయోగాలు, వివిధ అంశాలపై జరిగిన పోటీ పరీక్షలలో గెలుపొందిన విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత కెమిస్ట్రీ అధ్యాపకుడు డా.ముంద్రా ఆదినారాయణ జ్ఞాపకార్థం అందజేసిన బహుమతులను లైన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ అందజేసిన సందర్భంలో మాట్లాడుతూ విద్యార్థుల సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకొని విజ్ఞానవంతులుగా భావిభారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాస అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు చల్ల ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి జీలకర్ర రామస్వామి, విశ్వనాథ్, జడ్.పి.హెచ్.ఎస్ నేరేడుచర్ల ప్రిన్సిపాల్ బట్టు మధు కర్రీ సూర్యనారాయణ చిత్తలూరు సైదులు అధ్యాపక బంధం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం

**– నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి విజ్ఞాన శాస్త్రం అవసరం**

**– పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి**



పెబ్బేరు, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం జాతీయ విజ్ఞాన శాస్త్ర (సైన్స్ డే) దినోత్సవాన్ని పెబ్బేరు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్స్, లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్, బునియాదిపురం, రంగాపురం ప్రభుత్వ పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తనదైన శైలిలో నూతన ఆవిష్కరణలతో ఔరా అనిపించారు. ఇట్టి కార్యక్రమానికి పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన సౌర వ్యవస్థ, ఋుతువులు, విద్యుత్ సరఫరా, నీటి వనరులు, కిరణ జన్య సంయోగ క్రియ, శ్వాస వ్యవస్థ ప్రాముఖ్యత,మొక్కల అంకురు ఉత్పత్తి, మానవ విసర్జక వ్యవస్థ, సమగ్ర వ్యవసాయ వ్యవస్థ, మురికి నీటి శుద్ధి కేంద్రం తదితర నమూనాలను తయారు చేసిన విద్యార్థులు వాటి గూర్చి సమగ్రంగా వివరించారు. విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థులు మూడు భాషల్లో ఉపన్యాసాన్ని ఇచ్చారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసి ప్రదర్శించిన విజ్ఞాన శాస్త్ర పరికరాలు చూపరులను ఆకట్టుకు న్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన పరికరాలను, నమూనాలను పరిశీలించిన పాఠశాల యజమాన్యం విద్యార్థులను అభినందించింది. ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి విజ్ఞాన శాస్త్రం అవసరమని, విజ్ఞాన శాస్త్రం లేని వ్యవస్థ లేదని అన్నారు. 1986 లో నేషన్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవంగా జరపాలని అప్పటి భారత ప్రభుత్వాన్ని కోరిందని గుర్తు చేశారు. అప్పటి ప్రభుత్వం అంగీకరించి 1987 నుంచి ప్రతి సంవత్సరం 28న విజ్ఞాన శాస్త్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. విజ్ఞాన శాస్త్ర శాస్త్రవేత్త సివి రామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొన్న పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన రోజును జ్ఞాపకార్థంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మిగతా దేశాలతో మన దేశాన్ని సమానంగా నిలపడంలో ప్రపంచ స్థాయిలో అగ్ర నాయకత్వ స్థితికి చేర్చడంలో ఇంకా ఎన్నో



సాధించడంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో పాత్ర, శాస్త్రజ్ఞుల పాత్ర విలువ కట్టలేనిదని అన్నారు. జాతీయస్థాయిలో సైన్స్ స్ఫూర్తిని చాటడం విజ్ఞాన శాస్త్ర దినోత్సవ లక్ష్మని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, రంగారెడ్డి, సరోజిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.భరత్ కుమార్ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బెంగాళీ నామశూద్రులకు ఎస్సీ హోదా ఇవ్వండి

**డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**

**జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్ కు వినతి**



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (తీన్మార్ న్యూస్): బెంగాళీ నుంచి వలస వచ్చి స్థిరపడిన నామ శూద్రులను ఎస్సీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు వర్తింపచేసేలా చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ జాతీయ ఎస్సీహొకమీషన్ డైరెక్టర్ ను కోరారు. బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం పలువురు బెంగాళీలతో కలిసి హైదరాబాద్ లోని జాతీయ ఎస్సీ కమీషన్ ప్రాంతీయ కార్యాలయంహొ డైరెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 1971లో బంగ్లాదేశ్ నుండి బెంగాళీలు శరణార్థులుగా వచ్చి కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని స్థిరపడిన వేలాది మంది నామశూద్ర కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కొరారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో నామశూద్రులను ఎస్సీలుగా గుర్తించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా నామ శూద్రులను ఎస్సీ జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ ను కోరారు. సుదీర్ఘకాలంగా బెంగాలీలు ఎస్సీ హోదా కోసం పోరాడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న చండాల కులస్తులనే నామశూద్రులుగా పిలుస్తున్నారని అన్నారు. గతంలో వీరికి ఎస్సీ కులంగా పరిగణించి ఎస్సీ హోదాలో రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా నామ శూద్రులను ఎస్సీల్లో చెర్చేలా కమీషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.

# మేడారం జాతర తిరుగువారం మొక్కులు చెల్లించిన మంత్రి సీతక్క



తాడ్వాయి, ఫిబ్రవరి 28 (తీన్మార్ న్యూస్): బుధవారం శ్రీ సమ్మక్క సారమ్మ మహా జాతర తిరుగుబారం పండుగ అంగరంగ వైభవంగా గిరిజన పూజారులు గిరిజన సంస్కృతి సాంప్రదాయాల నడుమ నిర్వహించారు. జాతర ముగిసిన అనంతరం మొదటగా వచ్చే బుధవారం రోజున తిరుగు వారం పండుగ నిర్వహిస్తారు. పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారం మహా జాతర తిరుగువారం మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహా జాతర ముగిసిన అనంతరం కూడా మేడారం జాతరకు భక్తులు తమ భక్తులను చెల్లించుకుంటున్నారని రెండు లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని తిరుగువారం పండుగతో మేడారం మహా జాతర సమాప్తం అవుతుందని అనంతరం మేడారం మహా జాతరకు సంబంధించిన చిన్న జాతరలు మొదలవుతాయని తెలిపారు. మేడారంలో నిరంతరం పారిశుధ్య పనులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏఎస్పి సిరి శెట్టి సంకిర్త్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డి.ఎస్.పి రవీందర్, డి ఎల్ పి ఓ స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

**– విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా చదువుకోవాలి**

**– దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**






దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్):వనపర్తి జిల్లా, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సౌజన్యంతో నియోజకవర్గ పరిధిలోని కొత్తకోట, మదనాపురం మండలాలకు సంబంధించిన 10 తరగతి విద్యార్థులకు ఇంపాక్ట్ సంస్థకు చెందిన ఇంటర్నేషనల్ మోటివేటర్ గంప నాగేశ్వరరావు, తదితర మోటివేటర్స్ తో నిర్వహించిన మోటివేషనల్ క్లాసెస్ కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూధన్ రెడ్డి(జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఏకాగ్రతతో చదువుకోవాలని తెలిపారు. పదవతరగతి లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షల సమీపిస్తున్న సందర్భంగా ఎలాంటి ఒత్తిడి గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో మదనాపురం, కొత్తకోట నాయకులు కార్యకర్తలు, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేరేడుచర్ల, గరిడేపల్లి ఘనంగా టైలర్స్ డే వేడుకలు





నేరేడుచర్ల, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండల చౌరస్తాలో టైలర్స్ డే సందర్భంగా నేరేడుచర్లమండల ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడు సికేరా టైలర్ ఎస్.కె చాంద్ బాషా ఆధ్వర్యంలో ఎస్ కే సైదులు జెండా ఆవిష్కరించినారు. గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. టైలర్స్ డే ని ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో సంవత్సరానికి రూ.12,000/- ప్రతి టైలర్ కు అక్కడ ఇస్తున్నట్టుగా తెలంగాణలో కూడా అలాగే సంవత్సరానికి రూ.12,000/- ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టైలర్ జీవితాలు రాను రాను కనుమరుగైపోతున్నాయని వాళ్ళకి వీలైనంత త్వరగా ఈప్రభుత్వం నుండి సబ్సిడీ రుణాలు అంద చేయవలసిందిగా కోరుతూ ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ టైలర్ శ్రీనివాస చారి, విమల్ టైలర్ రాజేష్, మ్యాక్స్ టైలర్ లతీపు, జేఎస్ టైలర్ జోసెఫ్, శ్రీ సాయి టైలర్ పిల్లల మర్రి పుల్లారావు, సీనియర్ టైలర్స్ ఎస్కే సిద్దయ్య, మైబెల్లి, వెంకటేశ్వర చారి, ఆనంద్, టైలర్స్ వర్కర్స్ లక్ష్మయ్య, కనకయ్య, ఎరమాద సైదులు, అంజయ్య, రవి, చిట్టిపోల్ శీను, ఎస్కే రఫీ, దీకొండ వెంకన్న, కీర్తి వెంకన్న, గంజి వెంకన్న, బాల సైదులు, సుజాత, గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామం యూనియన్ నాయకులు ఎస్కే అఫ్జల్, యారమాద వెంకటేశ్వర్లు, ఎస్.కె బాల సైదా, తుంగతుర్తి రామకృష్ణ, సరికొండ రామరాజ, మరియు మహిళా, టైలర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం కేసు నమోదు



టేక్మాల్, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా టేక్మాల్ మండలం, ఎక్లాస్పూర్ పంచాయితీ రంగన్నపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మిస్సయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. టేక్మాల్ ఏఎస్ఐ తుక్కయ్య తెలిపిన వివరాల ప్రకారం రంగన్నపల్లి గ్రామానికి చెందిన ఇట్టిగారి రమేష్ (38) భార్యతో గొడవపడి 15 రోజుల క్రితం ఇంట్లో నుండి వెళ్ళిపోయాడు. 4.5 ఎత్తు చామన చాయ రంగు తెల్ల లుంగీ నల్ల అంగి ధరించి ఉన్నాడు. బందువుల వద్ద, చుట్టు పక్కల గ్రామాలలో వెతికిన ఆచూకీ లభించలేదు. బార్య తులసమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఎక్కడైనా ఈ వ్యక్తి కనబడితే 9347917783 9440627017 లకు సమచారం అందించాలని తెలిపారు.

# సమ్మక్క తల్లి పూజారి మృతి పట్ల సంతాపం ప్రకటించిన మంత్రి సీతక్క



తాడ్వాయి, ఫిబ్రవరి 28 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం జాతర పూజారి అయిన దశరథం అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. పూజా కార్యక్రమాల్లో సమ్మక్క పూజారి అయిన దశరథం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన అనారోగ్యానికి గురైనట్టు సమాచారం గత నాలుగు రోజులుగా చికిత్స పొందుతున్న అతను మంగళవారం తుదిశ్వాస విడిచారు. పూజారి మృతితో ఆదివాసీల్లో విషాదం నెలకొంది. ఇట్టి విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతి తనను కలిసిందని సీతక్క ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన జాన్ పహాడ్ మజీద్ కమిటీ సభ్యులు



పాలకవీడు, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): పాలక వీడు మండలం నూతన యస్ ఐ గా వచ్చిన లక్ష్మీ నర్సయ్య ను మండల పరిధి లోని జాన్ పహాడ్ గ్రామ మజీద్ కమిటీ ముస్లిం సోదరులు బుధ వారం రోజున కలిసి షాలువా తో సత్కరించి, మక్కా మసీదు చిహ్నం ఇచ్చి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదర్ సాబ్ షేక్ పీరు సాహెబ్, వైస్ చైర్మన్ గన్న సైదా, సెక్రెటరీ సైదులు, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ అప్డేట్ త్వరగా పూర్తవ్వాలి



కెరమెరి,: : ఆదిమ గిరిజన తెగల ఆధార్ అప్డేట్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ సెంటర్‌నుసందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ అప్డేట్ కోసం కెరమెరికి వచ్చే మారుమూల ప్రాంతాల ఆదివాసులకు ఇబ్బందుల్లేకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. తాగునీరు, అల్పాహారంవంటి సదుపాయం కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్ పాల్గొన్నారు.

## నిర్లక్ష్య డ్రైవింగ్ వల్లే రోడ్డు ప్రమాదాలు

మంచిర్యాలూ: నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. మంచిర్యాల పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరేశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి ప్రయాణికులను సురక్షితంగా గ మ్యస్థానాలకు చేర్చాలన్నారు. లైసెన్స్ తప్పనిసరి అని, మద్యం సేవించి వాహనం నడుపొద్దని, వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డు ప్ర మాదాలు జరిగినప్పుడు సామజిక బాధ్యతగా క్షతగాత్రులను దగ్గరలోని దవాఖానకు తరలించాలని కోరారు. త్వరలో లైసెన్స్ మేళా, ఆటో డ్రైవర్ల కోసం వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# మెపా ఆధ్వర్యంలో సభ్యులకు ఒక లక్ష ప్రమాద బీమా

### ప్రకటన విడుదల చేసిన మెపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్ల శ్రీనివాస్ ముదిరాజ్




హైదరాబాద్, ఫిబ్రవరి 28 (తీన్మార్ న్యూస్): మెపా రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు మెపా సభ్యత్వాలు తీసుకున్న వారికి ఒక లక్ష రూపాయల ప్రమాద బీమాను యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని ఆపదలో ఉన్న ముదిరాజ్ లకు ఒక అండగా ఉంటూ, వారికి చేదోడు వాదోడుగా ఉంటూ, ఒక కుటుంబానికి చేయూతనివ్వడానికి, సహాయంగా ఉంటుందని ముదిరాజ్ లకు కుటుంబాన్ని ఆదుకోవడానికి తక్కువ ప్రీమియంతో గ్రూప్ ఇన్సూరెన్స్ చేయడం జరిగిందని మెపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్ల శ్రీనివాస్ ముదిరాజ్, మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగుల మొగిలి ముదిరాజ్ తెలిపారు. ముదిరాజ్ లకు ఒక దిక్సూచిగా వెన్నంటే ఉంటున్నారు డాక్టర్ కొత్తగట్లు శ్రీనివాస్ ముదిరాజ్. ముదిరాజ్ లకు చేయూతనివ్వాలని మంచి బృహత్తరమైన ఆలోచనతో ముందుకు వచ్చి ఈ యొక్క ఒక లక్ష ప్రమాద బీమా చేయడం పట్ల మెపా హర్షం వ్యక్తం చేస్తూ, కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ కు పలువురు అభినందనలు తెలిపారు.

# దేశం మరింత అభివృద్ధి చెందాలంటే మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీని గెలిపించాలి

### - భారతదేశ గొప్పతనాన్ని ఇతర దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు నరేంద్ర మోడీ
### - మహిళా మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన



వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): భారతదేశ గొప్పతనాన్ని పలు దేశాలకు చాటి చెప్పిన ఘనత ఒక నరేంద్ర మోడీకి దక్కుతుందని వారణాసి కల్పన పేర్కొన్నారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీని గెలిపించుకుంటే భారతదేశం ఇంకా చాలా అభివృద్ధి చెందుతుంది. మోదీ భారత దేశ ప్రధాని అయిన తర్వాత దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. డోర్నకల్ నుంచి గద్వాల వరకు రైల్వే లైన్ సర్వేకోసం రూ.703 కోట్ల నిధులు విడుదల చేశారు. సర్వే అనంతరం రూ.5,530 కోట్లతో రైల్వే లైన్ నిర్మాణం పూర్తి అవు తుందని తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, కొల్లాపూర్ లో సోమశిల టూ సిద్దేశ్వరం కేబుల్ బ్రిడ్జిని కేంద్రం నిర్మించబోతుందన్నారు. 2014 నుంచి నరేంద్ర మోదీ మహిళల సంక్షేమం కోసం, దేశ సంక్షేమం కోసం ఎన్నో పథకాలను రూపొందించటం జరిగిందని 370 రద్దు, త్రిబుల్ తలాక్ రద్దు, సుకన్య సమృద్ధి యోజన, ముద్ర లోన్స్, మరుగుదొడ్ల నిర్మాణం, రోడ్లు, మెట్రో రైలు మరియు కొన్ని దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ప్రతి ఒక్క భారతీయుని కళ రామ మందిర నిర్మాణం, ఉచిత కరోనావ్యాక్సిన్, ఉచితరేషన్ బియ్యం అంతేకాకుండా భారత్ రైస్ పేరుతో సన్న బియ్యం తక్కువ రేట్ కి అందుబాటులోకి తేవటం మరియు ఎన్నో కార్యక్రమాలను చేపడుతూ భారతదేశాన్ని వికాసిత్ భారత్ గా అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే మోడీ మూడవసారి ప్రధానమంత్రి కావాలి. ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి ఓట్లు ఎంపీ సీట్లు గెలిపించాలని వారణాసి కల్పన కోరారు.

# మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా బొంగోని ఉప్పలయ్య గౌడ్ నియామకం





రాజపేట, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, నర్సాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం మండల శాఖ అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యారు. బుధవారం నియామక పత్రాన్ని హైదరాబాదులో జరిగిన మాజీ ప్రజాప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు మేడి శంకరయ్య అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు బూరుగు భాగ్యమ్మ నర్సిరెడ్డి, ఎర్రగుంట లావణ్య జస్వంత్, ఎంపి రహీం, రవీందర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ ప్రతినిధుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తన పదవికి పూర్తి న్యాయం చేస్తానని ఎన్నుకున్నందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

# ఘనంగా సైన్స్ డే వేడుకలు

### - ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు








రామన్నపేట, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలతో తయారుచేసిన ఆవిష్కరణలు నమూనాలు చాలా ఆకర్షణగా ఆలోచించిన చేసేవిగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉంటుందన్న విషయం ఇలాంటి సందర్భాల్లో బయటపడుతుంది అని సైన్స్ ఉపాధ్యాయురాలు జరీనా అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదుల్ రెడ్డి, సేవాసాదు, ఎస్తర్ రాణి, చైతన్య, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ హక్కుల దండోరా అవిర్భావ వేడుకలు

### - జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు
### - గనిపాక ప్రదీప్





వరంగల్, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు గనిపాక ప్రదీప్ అధ్వర్యంలో గీసుగొండ మండలంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గనిపాక అరుణ్, గనిపాక దయాకర్, కొర్నెల్, శ్రీకాంత్, జన్ను మహేష్, సర్దార్, పరం జ్యోతి, రామంచ యాకూబ్, లాడల్ల సుదర్శన్, నమిండ్ల మధు, పోలేపాక శివ, తదితరులు పాల్గొన్నారు.

**మొగిలిచర్ల లోజెండా ఆవిష్కరణ**

మొగిలిచర్ల గ్రామంలో జరిగినటువంటి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు గనిపాక ప్రదీప్ మాదిగ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధన, ఆత్మగౌరవం కోసం, మాదిగ అమర వీరుల ఆశయ సాధన సాధించడమే ధ్యేయంగా పెట్టుకొని ఏర్పడిన మాదిగ హక్కుల దండోరా రేపటితో దిగ్విజయంగా 3 సంవత్సరలు పూర్తి చేసుకొని 4వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా దండోరా రక్త బంధువులందరికీ మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# భువనగిరి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సైన్స్ ఫేర్







భువనగిరి టౌన్, ఫిబ్రవరి 28(తీన్మార్ న్యూస్): భువనగిరి పట్టణంలోని బుధవారం రోజున కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సైన్స్ ఫేర్ ఘనంగా నిర్వహించారు. ఈ సైన్స్ ఫేర్ కార్యక్రమం లో విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన డయాలసిస్ యంత్రం, మైక్రోస్కోప్, సోలార్ ప్లాంట్, డైజెస్టివ్ సిస్టం, చంద్రయాన్ 3 ప్రాజెక్ట్ మొదలగు ఎక్సిబిట్స్ స్రుజనాత్మకతను ప్రదర్శించారు. పిల్లల ప్రతిభకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల ప్రిన్సిపాల్ అఖిల హర్షం వ్యక్తం చేశారు.

## 'పది' పరీక్షల్లో ఒత్తిడికి లోనుకావద్దు



మంచిర్యాల : పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో రాయాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి ఉప సంచాలకుడు రవీందర్ రెడ్డి అన్నారు. వివేకావర్ధిని డిగ్రీ కళాశాలలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ వసతి గృహాల పదో తరగతి విద్యార్థులకు నిర్వహిం చిన 'ప్రేరణఅవగాహన తరగతులు' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎలాంటి పొరపాట్లు చేయవద్దని, పరీక్షలకు సంబం ధించి సందేహాలుంటే ఉపాధ్యాయులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పరీక్షలకు సిద్ధంగా ఉండాలని కోరారు. అనంతరం నిపుణులతో ఆయా సబ్జెక్టులపై అవగాహన కల్పించారు. సహాయ సాంఘిక సంక్షేమాధికారి రవీందర్, వసతి గృహ సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను పరిశీలించిన ఆర్డీవో



బెల్లంపలి : బూదాకలన్ శివారులో చేపట్టిన అక్రమ నిర్మాణాలను ఆర్డీవో హరిక్రిష్ణ పరిశీలించారు. ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారికి త్వరలోనే నోటీసులు అందిస్తామని, నిర్మాణాలను కూల్చివేస్తామని తెలిపారు. పోచమ్మ చెరువు పక్కన కబ్జాదారులు ఆక్రమించిన రెండెకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. త్వరలోనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోచమ్మ ఆలయం పక్కనే నిర్మిస్తున్న ఫ్రీజర్ గదిని తహసీల్దార్ సుధాకర్, బెల్లంపల్లి ఇన్‌చార్చి మున్సిపల్ కమిషనర్ భుజంగం సమక్షంలో కూల్చివేశారు.

## అవగాహన ఉంటేనే ప్రమాదాలను ఎదుర్కోవచ్చు

మంచిర్యాల: అవగాహన ఉంటే ఎలాంటి ప్రమాదాలనైనా ఎదుర్కోవచ్చని నేషనల్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్ఎఫ్) ఇన్‌స్పెక్టర్ బెటిన్ సింగ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విపత్తులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎన్‌ఎస్ఎస్, ఎన్‌సీసీ, సోషల్ వెల్ఫేర్ కాలేజ్, ఎస్‌ఆర్‌కేఎం నర్సింగ్ కళాశాల విద్యార్థులతో ప్రాక్టికల్స్ చేయించారు.

# కంచె లేదు... రక్షణ కరవు..

రాజన్న సిరిసిల్ల:ఈ వంతెన వద్ద కంచె ఏర్పాటు చేయని సమయంలో ఈ జలాశయం వద్దకు వచ్చి అందులో దూకి పలువురు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలున్నాయి. ఆత్మహత్యలకు కేంద్రంగా మారుతుండటంతో అధికారులు ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. ఇది గోదావరిఖని శివారులోని కోల్‌బెల్టు వంతెన. రక్షణకోసం తక్కువ ఎత్తులో సిమెంటు గోడ ఉంది. కేవలం రెండున్నర అడుగుల ఎత్తులో ఉన్న వంతెన రక్షణగోడపై నుంచి దూకి ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వంతెనకు ఇరువైపులా ఉన్న రక్షణగోడ తక్కువ ఎత్తులో ఉండటంతో సులువుగా నదిలోకి దూకే అవకాశం ఏర్పడుతోంది. కోల్‌బెల్టు వంతెన ఆత్మహత్యలకు కేంద్రంగా మారింది. ఈ ప్రాంతంలో నదిలోదూకి ఎంతోమంది ఆత్మహత్యాయత్నం చేస్తున్నారు. కొంత మందిని ఇక్కడ ఉన్న సిబ్బంది రక్షిస్తున్నా మరికొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల ఒకే రోజు రెండు మృతదేహాలు నదిలోంచి బయటపడ్డాయి. గోదావరిఖనికి చెందిన ఇద్దరు యువకులు నదిలో దూకి బలవన్మరణాలకు పాల్పడ్డారు. కుటుంబ సమస్యలు.. వ్యక్తిగత బాధలు.. కుటుంబ కలహాలు.. అనారోగ్య సమస్యలు.. ఇలాంటివి ఏదైనా ఆత్మహత్యవైపు పురిగొల్పుతున్నాయి. గడచిన నాలుగేళ్లలో 37 మంది నదిలో దూకి ప్రాణాలు కోల్పోయారు. అక్కడ రివర్‌గార్డులను ఏర్పాటు చేయడంతో నిరంతరం పర్యవేక్షణతో 157 మందిని కాపాడారు. ఇప్పటి వరకు మొత్తం 192 మంది బలవన్మరణానికి ప్రయత్నించారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలను కలుపుతూ గోదావరినదిపై నిర్మించిన కోల్‌బెల్టు వంతెన రవాణా పరంగా రెండు



జిల్లాల ప్రజలకు సౌకర్యంగా మారినప్పటికీ ఇదే వంతెన ఆత్మహత్యలకు కేంద్రంగా మారింది. రక్షణ కంచె ఏర్పాటుకు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న భారీ పరిశ్రమల నుంచి సహకారం అవసరం. వంతెనపై ఇరువైపులా ఇనుప కంచె ఏర్పాటు చేయడం ద్వారా ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేయవచ్చు. గతంలో ఎన్టీపీసీ నిధులతో ఇనుప కంచె ఏర్పాటు చేయాలని భావించారు. పోలీసు ఉన్నతాధికారులు సైతం ఎన్టీపీసీ అధికారులతో గతంలో మాట్లాడారు. నిధులు కేటాయించేందుకు ఎన్టీపీసీ మొగ్గు చూపినా పర్యవేక్షణ లేకపోవడంతో ఇనుప కంచె ఏర్పాటు ప్రయత్నాలు ముందుకు సాగలేదు. సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్‌ఎఫ్‌సీఎల్, జెన్‌కో పరిశ్రమలకు కేంద్రమైన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నాలుగు సంస్థల నుంచి నిధులు కేటాయిస్తే పక్కాగా కంచె ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందని స్థానికులు అంటున్నారు.

# అవకాశమున్నా.. కనిపించని ఆసక్తి



కరీంనగర్ :అనధికారిక ప్లాట్లు, అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్‌ఆర్‌ఎస్) పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈనెల 22న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొనడంతో అధికారులు వేగం పెంచారు. గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కాగా ఆశించిన స్థాయిలో దరఖాస్తు దారులు ముందుకు రావడం లేదు. ఉమ్మడి జిల్లాలోని రెండు నగరపాలిక లు, 14 పురపాలికలు, శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్–2020 దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోంది. వీటికి అక్టోబరు 31, 2020 వరకు ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించగా.. ఆ సమయంలో ఎలాంటి పత్రాలు సమర్పించకుండానే ఆన్‌లైన్‌లో రూ.వెయ్యి చెల్లించి నమోదు చేసుకున్నారు. నాలుగు జిల్లాల పరిధిలోని పురపాలికల్లో 1,13, 331 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు 424 పరిష్కరించారు. ఫీజు చెల్లించాలని కోరుతూ 7,241 దరఖాస్తుదారులకు లేఖలు పంపించారు. మిగతావి పెండింగ్‌లో ఉన్నాయి. కరీంనగర్ సుడాలో 21,063, వేములవాడ వీటీఏడీఏలో 3,873 దరఖాస్తులు రాగా 664 పెండింగ్‌లోనే ఉన్నాయి. పభుత్వం పట్టణ ప్రణాళిక అధికారులకు క్షేత్రస్థాయిలో స్థలాల పరిశీలన, అనుమతులు జారీ చేసే బాధ్యతలు అప్పగించింది. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులో ఇచ్చిన చరవాణి నంబర్ల ఆధారంగా వారికి సమాచారం ఇచ్చి వివరాలు సేకరిస్తున్నారు. ఆ తర్వాత అన్ని పత్రాలు, ప్లాట్ సక్రమంగా ఉన్నట్లైతే ఫీజు చెల్లించుకొని ఆమోదిస్తున్నారు. దరఖాస్తులు త్వరగా పరిష్కరించేందుకు రాష్ట్ర పురపాలక శాఖ ఉమ్మడి జిల్లాకు ఒక సబ్ నోడల్ అధికారిని నియమించింది. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అనధికారిక ప్లాట్లు, లేఅవుట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులు కరీంనగర్‌లోనే ఎక్కువగా వచ్చాయి. రాష్ట్రంలో దరఖాస్తుల పరిష్కారం, అనుమతుల జారీలో నగరపాలికనే ముందుంది. తద్వారా రూ. 1.99 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారిక లెక్కలను బట్టి తెలుస్తోంది. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు సమయంలో సూచించినట్లు 2020 ఆగస్టు 28లోపు రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లకు మాత్రమే క్రమబద్ధీకరిస్తారు. అప్పటి మార్కెట్ విలువ ఆధారంగా ఫీజు మదింపు చేస్తారు. 30 అడుగుల రహదారి లేకపోతే, పురపాలికకు గిఫ్ట్ డీడ్ చేయాల్సి ఉంటుంది. ఫీజు మొత్తం చెల్లించిన తర్వాత జారీ చేసిన ఉత్తర్వులు ఆన్‌లైన్‌లో తీసుకోవచ్చు. ఆ తర్వాత తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ప్లాట్లు, లేఅవుట్లకు అనుమతులు లేకపోవడంతో ఆ స్థలాలపై ఎలాంటి రుణాలు తీసుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో తిరిగి గడువు పొడిగిస్తారా? లేదా? అనే విషయం ప్రభుత్వం ప్రకటించాలని ప్రజలు కోరుతున్నారు.

# పత్తా లేని పంట కాలనీలు

జగిత్యాల: రాష్ట్ర ప్రభుత్వం 2019లో ప్రకటించిన క్రాప్‌కాలనీల(పైర్ల నడవా) ఏర్పాటు ఇప్పటికీ అమల్లోకి రాక దీర్ఘకాలిక ప్రయోజనాలు మృగ్యమయ్యాయి. ఉమ్మడి జిల్లాలో 15 సంవత్సరాలక్రితం వరిసాగు 1.82 లక్షల ఎకరాలుండగా ప్రస్తుతం 9 లక్షల ఎకరాలకు చేరింది. పత్తిసాగు 5.50 లక్షల ఎకరాలనుంచి 1.87 లక్షల ఎకరాలకు తగ్గగా మొక్కజొన్న 1.30 లక్షల ఎకరాల నుంచి 52 వేల ఎకరాలకు తగ్గింది. పసుపు, నువ్వులు, మిరప, పెసర, వేరుసెనగ, సెనగ, ఉలవ, పొద్దుతిరుగుడు, రాగులు, గోధుమ, సజ్జ, జొన్న, సోయాబీన్, గోధుమ, కొర్ర, ఉల్లి, మినుము తదితర అన్నిరకాల పంటలసాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గటంతో పంటల సమతూకం, వైవిధ్యం పూర్తిగా దెబ్బతింది. దీనివల్ల మార్కెట్‌లో ఉత్పత్తుల ధరల హెచ్చుతగ్గులుంటు న్నాయి. వరిలో అధిక నీరు, విద్యుత్ వినియోగం, ధాన్యాన్ని కొనుగోలు చేయటం తదితరాలు ఇబ్బందిగా మారాయి. మనం దాదాపు 25 రకాల కూరగాయలను తింటుండగా కేవలం టమాట, వంగ, బెండ, క్యాలీఫ్లవర్, క్యాబేజీ మాత్రమే మన ప్రాంతంలో సమృద్ధిగా ఉత్పత్తవుతున్నాయి. మిగిలిన అన్ని రకాల కూరగాయలు, ఆకుకూరలు దిగుమతి చేసుకోవాల్సివచ్చి ధరలు చుక్కలనంటుతున్నాయి. దీంతో స్థానికంగా రైతులకు లాభం లేకపోగా అధిక ధరగల కూరగాయలను తినలేక వినియోగదారుల సమతుల ఆరోగ్యం లోపిస్తోంది. దాదాపుగా 59 శాతం కూరగాయలను దిగుమతి చేసుకుంటుండగా ఉమ్మడి జిల్లాలో కూరగాయల సాగు మొత్తం 13 వేల హెక్టార్లకు చేరాల్సిఉంది. జగిత్యాల జిల్లాలో సంత్రాలను పండించేందుకు అనుకూల పరిస్థితులున్నట్లు ఉద్యానశాఖ గుర్తించగా సాగును పెంచాల్సి ఉంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో మామిడి తోటల సాగు మన అవసరాలకన్నా చాలా అధికంగా ఉండగా మామిడి కాయల ఎగుమతిపై దృష్టిసారించాల్సి ఉంది. అధికంగా



వినియోగించే అరటి, ద్రాక్ష, జామ, కర్బూజ, నేరేడు, సీతాఫల్, దానిమ్మ, పైనాపిల్ తదితర పండ్లలో స్థానికంగా అతితక్కువగానే ఉత్పత్తవుతున్నాయి. కేవలం యాపిల్ మినహా మిగిలిన అన్నిరకాల పండ్లను ఇక్కడి రైతులచే సాగుచేయించాలన్నది ఆలోచన. పండ్లతోటల సాగు పెరగకపోగా కేవలం ఆయిల్‌పామ్ తోటల సాగుపైనే ప్రస్తుతం దృష్టిసారించింది. పత్తి, వరిసాగులో ఇబ్బందుల దృష్ట్యా వీటి సాగును పరిమితం చేయాల్సి ఉంది. ఆవాలు తదితర నూతన పంటల విస్తీర్ణాన్ని పెంచాలి. మండలాలు, జిల్లాల వారీగా నేలలకు అనువైన పంటలను సూచించి మేలైన విత్తనాల సరఫరా, ఇతర సాగు ప్రోత్సాహ కాలను రాయితీగా అందించాలి. పంటల సాగులో శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలను, ఆధునిక సాంకేతికతను అందించటంతో సరాసరి దిగుబడులు పెరుగుతాయి. ఏర్పాటులో ప్రతి నియోజకవర్గానికొక ఆహారశుద్ధి పరిశ్రమను నెలకొల్పితే రైతులతో పాటుగా స్థానిక వినియోగదారులకూ మేలు కలుగుతుంది. కనీసం వచ్చే వానాకాలం వరకు క్రాప్‌కాలనీల ఏర్పాటును అమల్లోకి తేవాల్సిఉంది.

# గల్ఫ్‌లో ఉద్యోగాల పేరుతో మోసం



మెట్‌పల్లి, న్యూస్‌టుడే: దుబాయ్‌లో మంచి ఉద్యోగాలని తమను నమ్మించి నకిలీ వీసాలతో మోసం చేశాడని నిర్మల్ జిల్లాతో పాటు మెట్‌పల్లి ప్రాంతానికి చెందిన బాధితులు మెట్‌పల్లిలోని గల్ఫ్ ఏజెంట్ ఇంటి ఎదుట ఆందోళనకు దిగారు. నిర్మల్ జిల్లా లోకేశ్వరం, ముథోల్, చిట్యాల, కడ్తాల్, ఖానాపూర్, ఎల్లగడప తదితర పరిసర ప్రాంతాలకు చెందిన వారికి మెట్‌పల్లికి చెందిన ఓ గల్ఫ్ ఏజెంట్ పరిచయమయ్యాడు. రూ. 50 వేలు చెల్లిస్తే దుబాయ్‌లోని ఓ కంపెనీలో మంచి వేతనంతో ఆఫీస్‌బాయ్, స్టోర్ కీపర్, అసిస్టెంట్ స్టోర్ కీపర్, ఎలక్ట్రీషియన్ వంటి ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలకడంతో ఉపాధి ఆశతో నాలుగు నెలల కిందట ఏజెంట్‌కు సుమారు 40 మంది డబ్బులు చెల్లించారు. ఇటీవల కొంతమందికి దుబాయ్‌లోని ఓ కంపెనీ పేరుతో వీసాపత్రాలు అందజేశాడు. రూ. 1,800 వేల ధరమ్స్ వేతనంతో పాటు రూ. 200 అలవెన్సు అని చెప్పాడు. దీంతో 18మంది దుబాయ్ వెళ్లేందుకు టికెట్లు కొనుగోలు చేసి, వీసాపత్రాలతో ఈ నెల 25న హైదరాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అధికారులు పరిశీలించి, అవి నకిలీవని చెప్పడంతో 16 మంది వెనక్కి వచ్చారు. ఇద్దరు దుబాయ్ వరకు వెళ్లగా, అక్కడి అధికారులు పరిశీలించి వీసాపత్రాలు నకిలీవని చెప్పి తిప్పి పంపించారు. బాధితులు శనివారం మెట్‌పల్లిలోని ఏజెంట్ ఇంటికి తరలివచ్చి ఆందోళనకు దిగారు. ఏజెంట్ లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. దుబాయ్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని తనతో సహా సుమారు 40 మంది వద్ద రూ. 10.60 లక్షలు తీసుకొని మోసం చేశాడని మెట్‌పల్లి పరిధి వెంకట్రావుపేటకు చెందిన మండలోజు అజయ్ ఇచ్చిన ఫిర్యాదుతో పట్టణానికి చెందిన ఏలేటి రమేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి పేర్కొన్నారు.

# అవగాహన మంత్రం.. ఉపాధికి ఊతం

ఖమ్మం: జాబ్ మేళాలు నిర్వహించి సంస్థలకు.. నిరుద్యోగులకు వారధిగా నిలుస్తోంది. చదువుకునే యువతకు ఉపాధి అవకాశాలపై దిశానిర్దేశం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఖమ్మం నగరం శివారు టేకులపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో కార్యాలయం ఉంది. పాత ఉపాధి కల్పనశాఖ పని తీరుకు భిన్నంగా, నేటి యువత ఆలోచనలకు అనుగుణంగా దీన్ని రూపొందించారు. ఐదేళ్ల ఒప్పంద పద్ధతిలో ఓ యువ నిపుణుడిని(యంగ్ ప్రొఫెషనల్)ను నియమించారు. ఇతను జిల్లా ఉపాధి కల్పనాధికారి పర్యవేక్షణలో ఉంటారు.. జిల్లాలోని అన్ని కళాశాలలకు తిరిగి ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించడంతో పాటు, కార్పొరేట్, ఇతర సంస్థల్లోని ఉద్యోగాల ఖాళీలను గుర్తించి జాబ్‌మేళాలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇప్పుడు జిల్లాలో జరుగుతున్న జాబ్‌మేళాలన్నీ ఇవే కోవకే చెందుతాయి. ఇటీవలే విదేశాల్లోని ఉద్యోగ అవకాశాలకు అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టారు. ఉనికి కోల్పోతున్న ఉపాధి కల్పన శాఖను ఆధునీకరించి చేసిన మార్పుల ప్రతిరూపమే ఇది.. యంగ్ ప్రొఫెషనల ఉండగా.. ఇద్దరు కౌన్సెలర్ల నియామకం జరగాల్సి ఉంది. నిరాశలో ఉన్న యువతకు వీరు మార్గదర్శనం చేయాల్సి ఉంటుంది. ఈ నియామకాలు కూడా త్వరలో జరిగే అవకాశం ఉందని ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్ చెప్పారు. జాబ్‌మేళాలు విరివిగా నిర్వహిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫార్మసీ రంగం విస్తరిస్తున్న క్రమంలో ఈ రంగంలోకి కార్పొరేట్ సంస్థలు చేరుతున్నాయి. వ్యాపార కేంద్రాలను విస్తరిస్తున్నాయి. దీంతో ఈ రంగంలో ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పెరిగాయి. ఇప్పటి వరకు నిర్వహించిన జాబ్‌మేళాల్లో 40 శాతం ఫార్మసీ సంస్థలు ఉద్యోగుల కోసం వచ్చాయి. తాజాగా జరిగిన జాబ్‌మేళాలోనూ 13 మంది ఉద్యోగాలు సాధించారు. ఉపాధి కల్పనశాఖ నిర్వహించే జాబ్‌మేళాలన్ని దాదాపుగా మోడల్ కెరీర్ కేంద్రంలోనే నిర్వహిస్తున్నారు. కొత్త కలెక్టరేట్ అందుబాటులోకి వచ్చాక ఉపాధి కల్పనాశాఖ కార్యాలయం అక్కడే కొలువుదీరింది. గత ఏడాది నవంబరు మినహాయిస్తే మిగిలిన 11 మాసాల్లో జాబ్‌మేళాలు నిర్వహించారు. 27 కార్పొరేట్ సంస్థలు ఖమ్మానికి వచ్చాయి. 2,742 జాబ్‌లు లక్ష్యం కాగా.. 1,258 మంది తుది జాబితాకు చేరారు. జిల్లాకు చెందిన 516 మంది ఉద్యోగాలు దక్కించుకున్నారు. కొన్ని సంస్థలు మహిళా అభ్యర్థులకే అవకాశం కల్పిస్తున్నాయి. తొలి విడతలో 20, మరో విడతలో 25 మంది.. ఏడాది కాలంలో 45 మంది మహిళలు కొలువులు సాధించారు. పేరొందిన కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం వచ్చింది.ణనీయంగా పెరిగాయి. ఇప్పటి వరకు నిర్వహించిన జాబ్‌మేళాల్లో 40 శాతం ఫార్మసీ సంస్థలు ఉద్యోగుల కోసం వచ్చాయి. తాజాగా జరిగిన జాబ్‌మేళాలోనూ 13 మంది



ఉద్యోగాలు సాధించారు. ఉపాధి కల్పనశాఖ నిర్వహించే జాబ్‌మేళాలన్ని దాదాపుగా మోడల్ కెరీర్ కేంద్రంలోనే నిర్వహిస్తున్నారు. ఫార్మసిస్ట్‌గా నియామక పత్రం అందుకున్నా. హైదరాబాదులో ఉద్యోగంలో చేరాల్సి ఉంది. పెద్ద సంస్థ కాబట్టి పనిని బట్టి వేతనాలు, సదుపాయాలు ఉంటాయనే నమ్మకం కుదిరింది. నిన్నటి వరకు ఖమ్మంలోనే చేశా. నగరంలోని ఓ సంస్థలో ఉద్యోగం చేస్తున్నా. జాబ్‌మేళా ప్రకటన చూసి మోడల్ కెరీర్ కేంద్రానికి వచ్చా. మెడ్‌ప్లస్ సంస్థలో ఉద్యోగం సాధించా. మార్పు ఉంటే ఎదుగుదల ఉంటుందని పెద్ద సంస్థలో చేరాలనుకున్నా. అవకాశం దక్కింది. ఇప్పటికే కొన్ని జాబ్‌మేళాల్లో పాల్గొన్నా.

# పురపాలక సంఘాల ఆధునీకరణకు చర్యలు

మంచిర్యాల : జిల్లాలోని పురపాలక సంఘాల ఆధునీకరణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన జంక్షన్‌లను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బీ. రాహుల్, డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, డీఎఫ్‌వో శివ్‌ఆశీష్‌సింగ్, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పురపాలక సంఘం అభివృద్ధి, ఆధునీకరణ, సుందరీకరణలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీటాకీస్ చౌరస్తాలో ప్రకృతి నేపథ్యం, బెల్లంపల్లి చౌరస్తాలో దేశభక్తి నేపథ్యంతో జాతీయ జెండా, త్రివిధ దళాల సైనికుల ప్రతిమలు, వెంకటేశ్వర టాకీస్ చౌరస్తాలో కుటీర పరిశ్రమలు ప్రతిబింబించేలా జంక్షన్లు ఏర్పాటు చేశామన్నారు. మాజీ సైనికులు, పోలీసు అధికారులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎంసీ కమిటీల రద్దుతో చెక్ పవర్ సమస్య

బూర్గంపాడు :పాఠశాలల అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించే పాఠశాల యాజమాన్య కమిటీలను ఇటీవల ప్రభుత్వం రద్దు చేసింది. ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించినా.. ఆ తర్వాత నిర్ణయం మారింది. ప్రస్తుత విద్యాసంవత్సరం మరో మూడు నెలల్లో పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో వచ్చే జూన్ తర్వాతే ఎస్ఎంసీ ఎన్నికలకు సంబంధించి ముందడుగు పడే అవకాశం ఉంది. ఈ క్రమంలో 'మన ఊరు–మన బడి' కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి చెల్లింపులపై గుత్తేదారుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆయా పనుల నిర్వహణ, పర్యవేక్షణకు సర్పంచి, కార్యదర్శి, ప్రధానోపాధ్యాయుడు, ఎస్ఎంసీ అధ్యక్షులతో కమిటీ ఏర్పాటు చేశారు. ప్రారంభంలో ఆ నలుగురినీ బిల్లుల చెల్లింపులకు బాధ్యులుగా పేర్కొన్నారు. ఆ తర్వాత చెక్కులు జారీ చేసే ప్రక్రియలో ప్రధానోపాధ్యాయుడు, ఎస్ఎంసీ అధ్యక్షులను కీలకం చేశారు. వారిద్దరి సంతకాలతోనే బిల్లులు విడుదల చేశారు. ప్రస్తుతం ఎస్ఎంసీ కమిటీల రద్దుతో బకాయి బిల్లులు వస్తే ఎలా చెల్లింపులు చేపడతారనే సందేహాలు గుత్తేదారుల్లో వ్యక్తం అవుతున్నాయి. పలుచోట్ల పనులు పూర్తిచేసి చాలాకాలం అవుతున్నప్పటికీ సగం మేర మాత్రమే బిల్లులు చెల్లించారు. అసలే ఆర్థిక ఇబ్బందులుపడుతున్న నేపథ్యంలో ఎస్ఎంసీల రద్దు మరింత ఇబ్బందికరంగా మారనుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,064 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలున్నాయి. తొలి



విడతలో 368 పాఠశాలల్లో అభివృద్ధి పనులు ప్రారంభించారు. బిల్లులు చెల్లింపునకు సంబంధించి సుమారు రూ. 20 కోట్లు మంజూరయ్యాయి. వాటిని గుత్తేదారులకు అందజేశారు. ప్రస్తుతం పలు పనులు పూర్తవగా.. వాటికి బిల్లుల కోసం గుత్తేదారులు ఎదురుచూస్తున్నారు. ఎస్ఎంసీ అధ్యక్షుల స్థానంలో రెండో వ్యక్తిగా చెక్‌పవర్ ఎవరికిస్తారనేది ప్రస్తుతం సందిగ్ధంగా మారింది. రోజుల వ్యవధిలో సర్పంచుల పదవీ కాలం కూడా పూర్తవుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏ విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. బిల్లుల చెల్లింపులకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం ఇప్పటికే ఏర్పాట్లు చేపట్టినట్లు తెలుస్తోంది.

# రుణ లక్ష్య సాధన దిశగా అడుగులు



కరీంనగం మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి ఏటా బ్యాంకు గ్యారంటీతో రుణాలు మంజూరు చేస్తోంది. తీసుకున్న అప్పు సమయంలోపు చెల్లించిన వారికి మరింత పెంచి అందిస్తోంది. 2023–24 ఆర్థిక సంవత్సరానికి మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు రూ. 64,035.79 లక్షలను ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. ఇప్పటివరకు కరీంనగర్ జిల్లా అధికార బృందం రూ. 54,904.67 లక్షలు 85.74 శాతం లక్ష్యం సాధించింది. కరీంనగర్ జిల్లాకు ప్రభుత్వం 9924 మహిళా సంఘాలకు రూ. 64035.79 లక్షలు లక్ష్యంగా నిర్ణయించగా డిసెంబరు 31 తేదీ వరకు 5557 మహిళా సంఘాలు రూ. 54904.67 లక్షల లక్ష్యాన్ని ఛేదించి 85.74 శాతంగా ఉన్నారు. ఇంకా మిగిలిన నాలుగు నెలల్లో ఇంకా రూ. 9131.12 లక్షల లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంది. శంకరపట్నం మండలానికి కేటాయించిన లక్ష్యం 95 శాతం చేరుకోగా, తిమ్మాపూర్, వీణవంక, హుజూరాబాద్, జమ్మికుంట, చిగురుమామిడి, గంగాధర, కరీంనగర్ గ్రామీణం మండలాలు 90 శాతానికి పైగా సాధించాయి. రామడుగు, ఇల్లందకుంట, గన్నేరువరం, సైదాపూర్, చొప్పదండి, మానకొండూర్ మండలాలు 80 శాతానికిపైగా సాధించగా కొత్తపల్లి మండలం మాత్రం అతి తక్కువగా 78 శాతం చేరుకుంది. గతేడాది రూ. 704.11 కోట్ల లక్ష్యాన్ని సాధించి రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం అవార్డు అందజేసింది. మహిళా సంఘానికి ఇచ్చే రుణంతో ముగ్గురం స్నేహితులం కలిసి రూ. 4 లక్షలతో కొత్తపల్లిలో మగ్గంవర్క్ ప్రారంభించాం. నెలకు రూ. 20 వేల వరకు సంపాదిస్తున్నా. ప్రస్తుతం మిగతా వారు లేరు. నేను ఒక్కదాన్నే దుకాణం చూసుకుంటున్నా. పాఠశాలలు ప్రారంభ సమయంలో యూనిఫాం తీసుకొచ్చి మరో పది మందితో కుట్టించి డబ్బులు సంపాదిస్తున్నా. ప్రభుత్వం రుణం ఇవ్వడం నాకు ఆర్థికంగా ఉపయోగపడింది.

# ఎంపీ ఎన్నికల్లో గెలుపు వ్యూహంపై సమీక్ష

కరీంనగర్:కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో భారాస అభ్యర్థి గెలుపు లక్ష్యంగా అనుసరించాల్సి విషయాలపై శనివారం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ స్థానిక ఆయన క్యాంపు కార్యాలయంలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల్లోని 40 మండలాలు, మున్సిపాలిటీల్లో విస్తృత పర్యటన కోసం రూట్‌మ్యాప్ సిద్ధం చేయడంపై చర్చించారు. త్వరలో అన్ని మండలాల్లో సైకిల్ యాత్రా, బస్సు యాత్రనా? లేదంటే పాదయాత్రగా పర్యటించడంపై వినోద్‌కుమార్ నాయకులతో సమాలోచనలు జరిపారు. ఎన్నికలకు ఎక్కువ సమయం లేని కారణంగా ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.వి.రామకృ ష్ణారావు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలతోపాటు రెండు జిల్లాల్లోని నాయకులతో సమావేశమై గెలుపు లక్ష్యంగా



సమాలోచనలు జరపాలని నిర్ణయించారు. కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు టి.ఆగయ్య, నాయకులు వి.వెంకటేశ్వర్‌రావు, జక్కుల నాగరాజు, పి.అనీల్‌మార్ గౌడ్, రవీందర్‌రెడ్డి, డి.సంపత్, తిరుపతినాయక్, కె.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# డీఎంకే ఇస్రో ప్రకటనలో "చైనా జెండా"..

## బీజేపీ తీవ్ర విమర్శలు..



తమిళనాడు అధికార పార్టీ డీఎంకే ఇస్రో ప్రకటన వివాదాస్పదంగా మారింది. తమిళనాడు రాష్ట్రంలోని కులశేఖర పట్నంలో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న ఇస్రో స్పేస్‌పోర్టు గురించి డీఎంకే మంత్రి చేసిన ప్రకటనలో చైనా జెండా ఉంచడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాకెట్ పై భాగంలో చైనా జెండా కలిగి ఉండటంతో డీఎంకే అభాసుపాలవుతోంది. రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి అనితా రాధాకృష్ణన్ విడుదల చేసిన ప్రకటనలో.. ఇస్రో కులశేఖరపట్టణంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేయడాన్ని ఉద్దేశిస్తూ, ప్రధాని నరేంద్రమోడీ, మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి, సీఎం స్టాలిన్, అతని కుమారుడు ఉదయనిధి స్టాలిన్ ఫోటోలో ఓ ప్రకటన ఇచ్చాడు.

అయితే, అనుకోకుండా రాకెట్ పై భాగంలో చైనా జెండాను ఉంచారు. దీంతో బీజేపీ, అధికార బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. బీజేపీ నేతృత్వంలోని కేంద్రం ప్రాజెక్టులపై డీఎంకే తన ముద్ర వేస్తోందని, వాటికి క్రెడిట్ దక్కేలా చేసేందుకు ప్రయత్నిస్తోందని ప్రధాని మోడీ ఆరోపించారు. డీఎంకే ఏ పని చేయని పార్టీ అని, కానీ క్రెడిట్ తీసుకునేందుకు మాత్రం ముందుంటుందని అన్నారు. మన పథకాలపై వారి స్టిక్కర్లు అంటించుకుంటున్నారని, ఇప్పుడు చైనా స్టిక్కర్లును కూడా అంటిస్తున్నారంటూ తిరునల్వేలిలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఎద్దేవా చేశారు.

భారతదేశా అంతరిక్ష పురోగతిని చూడటానికి వారు సిద్ధంగా లేరు, ప్రజలు చెల్లించే పన్నులతో ప్రకటనలు ఇస్తూ, అందులో భారత అంతరిక్ష చిత్రాలను కూడా చేర్చరని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై మాట్లాడుతూ.. డీఎంకే ప్రకటనను ఖండించారు, డీఎంకే దేశ సార్వభౌమాధికారాన్ని విస్మరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేవారు. చైనా పట్ల డీఎంకే నిబద్ధతకు ఇది నిదర్శనమని, ఇస్రో రెండో లాంచ్ ప్యాడ్ ప్రకటించినప్పటి నుంచి తమ స్టిక్కర్లు అంటించేందుకు డీఎంకే తహతహలాడుతోందని ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు. డీఎంకే పెద్దగా మారలేదు, అధ్వాన్నంగా మారిందని అన్నామలై దుయ్యబట్టారు.

# ఆస్పత్రుల్లో చికిత్సలకు ఫీజులపై కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



పేదల కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు తీసుకొస్తున్నాయి. ముఖ్యంగా వైద్యంలో వివిధ సదుపాయాలు కల్పిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు ప్రయివేట్ ఆస్పత్రుల్లో చికిత్సలకు అయ్యే ఖర్చులపై వెసులుబాటు కల్పిస్తున్నాయి.

అయినా.. కూడా పేదలకు వైద్యం భారంగానే మారుతోంది. ప్రభుత్వ, ప్రయివేట్ వైద్య చికిత్సలకు అయ్యే ఖర్చుల్లో గణనీయమైన వ్యత్యాసాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. వివిధ ప్రాంతాల జీవన ప్రమాణాలకు అనుగుణంగా వైద్య చికిత్సలకు ప్రామాణిక రేటును నిర్ధారించే క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ నిబంధనలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది.

స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వాజ్యాన్ని సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ రూల్స్, 2012లోని రూల్ 9 ప్రకారం రోగులకు ఆస్పత్రుల్లో ప్రతి వైద్యానికి ప్రామాణిక ఫీజు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ.. ఇందులో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించింది. అలాగే ఈ రూల్ ప్రకారం అందించాల్సిన చికిత్సల ఖర్చు వివరాలను ఆస్పత్రుల్లో స్థానిక భాషల్లో ప్రచురించి రోగులకు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పింది. ఇక రాష్ట్ర ప్రభుత్వాల్తో సంప్రదింపులు జరిపి ప్రతి వైద్యానికి అయ్యే ఖర్చు వివరాలను ఆస్పత్రుల్లో ప్రదర్శించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇక దీనిపై స్పందించిన కేంద్ర ప్రభుత్వ తరఫు న్యాయవాది.. రాష్ట్రప్రభుత్వాలతో ఇదే విషయంపై పలుమార్లు చర్చలు జరిగాయని.. కానీ ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు.. నెల రోజుల లోపు స్టాండర్డ్ రేట్లను నోటిపై చేసేలా అన్ని రాష్ట్రాల ఆరోగ్య కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం ఇకనైనా స్పందించి చర్యలు తీసుకోకపోతే.. పిటిషనర్ కోరికమేరకు సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ సూచించిన ప్రామాణిక రేట్లను అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది.

# రాముడే లేడని మాట్లాడిన కాంగ్రెస్ కావాలా?..

## రాముడికి గుడి కట్టిన మోడీ కావాలా?



రాముడే లేదని మాట్లాడిన కాంగ్రెస్ కావాలా? లేదా రాముడికి గుడి కట్టిన ప్రధాని నరేంద్ర వెూడీ కావాలా? అని ప్రజలు ఆలోచించుకోవాలని బీజేపీ ఎంపీ డా లక్ష్మణ్ అన్నారు.

హిందువుల కోసం అయోధ్య రామమందిర నిర్మాణాన్ని చేపట్టిన గొప్ప వ్యక్తి మన నరేంద్ర మోడీ అని పేర్కొన్నారు. ట్రిపుల్ తలక్ రద్దు చేసి ముస్లిం మహిళలకి అన్నగా నిలిచిన వ్యక్తి మన మోడీ అని అన్నారు. పాత బస్తీ బాగుపడాలంటే బీజేపీని గెలిపించాల్సిందే అని లక్ష్మణ్ ప్రజలను ఉద్దేశించి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ విజయ సంకల్ప యాత్రలతో కమలదళం ముందుకెళ్తోంది. రాష్ట్ర నేతలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతున్నారు. నేడు ఎంపీ డా లక్ష్మణ్ గౌలిపురాలో విజయ సంకల్ప యాత్ర చేశారు.

గౌలిపురాలో బీజేపీ విజయ సంకల్ప యాత్ర నేపథ్యంలో పాత బస్తీ మొత్తం కాషాయ మయంగా మారింది. గౌలిపురాలో ఎంపీ డా లక్ష్మణ్ మాటాడుతూ 'ప్రధాని మోడీని మూడోసారి ప్రధాని చేయాలని ప్రజల మద్దతు కూడగట్టుకుంటూ విజయ సంకల్ప యాత్ర ప్రారంభించాము. విజయ సంకల్ప యాత్రకు గ్రామాల్లో, పట్టణాల్లో ఘన స్వాగతం పుకుతున్నారు. ట్రిపుల్ తలక్ రద్దు చేసి ముస్లిం మహిళలకి అన్నగా నిలిచిన వ్యక్తి మన మోడీ. హిందువుల కోసం అయోధ్య రామ మందిర నిర్మాణాన్ని చేపట్టిన గొప్ప వ్యక్తి మన నరేంద్ర మోడీ. రాముడే లేదు.. రామునికి గుడి ఎందుకు అని కాంగ్రెస్ పార్టీ అంది. ఇపుడు రాజకీయం కోసం దేవుడి పేరు వాడుకుంటున్నారు. రాముడే లేడని మాట్లాడిన కాంగ్రెస్ కావాలో?, రాముడికి గుడి కట్టిన మోడీ కావాలో ప్రజలు ఆలోచించాలి' అని అన్నారు.

'కర్ణాటక ఎమ్మెల్సీ నసీర్ షా గెలిచిన సందర్భంగా పాకిస్థాన్ జిందాబాద్ అని నినాదాలు చేశారు. మన దేశంలో ఉంటూ, మన దేశ తిండి తింటూ, మన ప్రజలతో ఎన్నుకోబడ్డ కాంగ్రెస్ నేతలు పాకిస్థాన్ దేశంకి జిందాబాద్ అనడం సిగ్గు చేటు. కాంగ్రెస్ అధిష్టానం వాళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. దేశం సస్యసామలంగా ఉండాలంటే మోడీ ప్రభుత్వంతోనే సాధ్యం. నేను ఉత్తర ప్రదేశ్ నుండి రాజ్యసభ సభ్యుడుగా ఉన్నాను. అక్కడ సీఎం యోగి అధిత్యనాథ్ గ్యాంగ్ స్టార్స్ మాఫియాను బుల్డోజర్లతో కూల్చేశారు. ఇప్పుడు ఉత్తర ప్రదేశ్ చాలా ప్రశాంతంగా ఉంది. అలాగే హైదరాబాద్ నగరంలో బీజేపీని గెలిపిస్తే సస్యసామలంగా మారుతుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓవైసీ తొత్తులుగా మారి.. పాత బస్తిని డెవలప్ జరగకుండా చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ కుటుంబం కోసం పని చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ నెహ్రూ కుటుంబం కోసం పని చేస్తుంది. కానీ బీజేపీ పార్టీ మాత్రం ప్రజల కోసం, దేశం కోసం పని చేస్తుంది. పాతబస్తీ బాగుపడాలంటే బీజేపీని గెలిపించాల్సిందే' అని ఎంపీ డా లక్ష్మణ్ పేర్కొన్నారు.

# అక్రమ మైనింగ్ కేసులో ఎస్పీ చీఫ్ అఖిలేష్‌కి సీబీఐ సమన్లు..!



అక్రమ మైనింగ్ కేసు విచారణలో సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్‌కి కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) సమన్లు జారీ చేసింది. ఈ కేసులో సాక్షిగా హాజరుకావాలని సమన్లలో కోరారు. యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్‌ని రేపు దర్యాప్తు సంస్థ ప్రశ్నించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. అఖిలేష్ 2012 నుంచి జూన్, 2013 మధ్య మైనింగ్ శాఖను నిర్వహించాడు.

ఉత్తరప్రదేశ్‌లోని ఏడు జిల్లాలు, షామ్లీ, కౌశాంబి, ఫతేపూర్, డియోరియా, సహరాన్‌పూర్, హమీర్‌పూర్ మరియు సిద్ధార్థనగర్‌లో అక్రమ మైనింగ్ కేసులు నమోదయ్యాయి. 2012 నుంచి 2016 మధ్య కాలంలో నిబంధనలను పాటించకుండా ప్రభుత్వ అధికారులు కొన్ని అక్రమ మైనింగ్ స్థలాలను కేటాయించారని ఆరోపణలు ఉన్నాయి. ఎన్‌జీటీ ఆదేశాలను ఉల్లంఘించి మైనింగ్ హక్కులు కూడా ఇచ్చారని సీబీఐ పేర్కొంది.

ఇప్పటికే పలువురు ప్రతిపక్ష నేతలు అవనీతి ఆరోపణల్లో ఇరుక్కున్నారు. మద్యం కుంభకోణంలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ని ఈడీ విచారణకు హాజరుకావాలని 8 సార్లు సమన్లు జారీ చేసినప్పటికీ పట్టించుకోవడం లేదు. ఇక జార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌ని కూడా అవినీతి ఆరోపణల్లో ఈడీ అరెస్ట్ చేసింది. పశ్చిమబెంగాల్ టీఎంసీ నేతలు కూడా పలు కుంభకోణాల్లో చిక్కుకున్నారు.

# కుక్కల దాడి.. 120 గొర్రెలు మృతి


## ప్రభుత్వం ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలని వేడుకోలు



తుంగతుర్తి: కుక్కల దాడిలో 120 గొర్రెలు మృతిచెందిన విషాద సంఘటన తుంగతుర్తి మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకున్నది.

,గ్రామానికి చెందిన బాధితుడు దాయం రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గత కొద్ది సంవత్సరాలుగా తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న మామిడి తోటలో 300 గొర్రెల పెంపకం చేస్తున్నాడు. రోజు మాదిరిగానే మంగళవారం సాయంత్రం గొర్రెలను షెడ్లలో తోలి, రాత్రి పది గంటలకు పని వారు ఇంటికి వెళ్లి పోయారని తెలిపారు. అర్ధరాత్రి వీధి కుక్కలు గొర్రెల చుట్టూ ఉన్న షెడ్ ఫెన్సింగ్ వైర్ కింద నుంచి మట్టిని తోడి ద్వారం చేసుకొని గొర్రెల షెడ్డులోనికి ప్రవేశించాయని, అవి ఒక్కసారిగా గొర్రెలపై దాడి చేసి తమ ఇష్టాను రీతిగా 120 గొర్రెలను కరచి చంపి వాటి రక్తం త్రాగాయని తెలిపారు. మరో 20 గొర్రెలను కరువగా తీవ్ర గాయాలు కావడంతో అవి చావుబతుకు మధ్యన కొట్టుమిట్టాడుతున్నాయని తెలిపారు. బుధవారం ఉదయం పని వారు షెడ్ లోకి వెళ్లి చూడగా గొర్రెలు చనిపోయి ఉండడం, అందులో కొన్ని కుక్కలు గొర్రెల రక్తం తాగుతూ కనబడడంతో వాటిని పట్టుకోడానికి ప్రయత్నం చేశారని కానీ అవి తప్పించుకున్నట్లు తెలిపారు. ఇంత పెద్ద సంఖ్యలో గొర్రెలు చనిపోవడంతో చుట్టుపక్క గ్రామాల వాళ్ళు షెడ్ దగ్గరకు వెళ్లి కన్నీరు పెడుతున్నారు. గొర్రెల మృతితో రూ.15 లక్షల పైగా నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తనను ఆదుకోని నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు.

# వామ్మో.. వైజాగ్ బీచ్‌లో వింత జీవి.. హడలెత్తిపోయిన స్థానికులు..!



విశాఖపట్నం, ఫిబ్రవరి28: విశాఖ సాగర తీరంలో సాగర్ నగర్ బీచ్ ఒకటి ఉంది. ఇక్కడ ఎప్పుడూ పెద్దగా హడావుడి కనిపించదు. కానీ, మత్స్యకార సోదరులు వేటకు వెళ్లి తిరిగి వచ్చినప్పుడు మాత్రం కొద్దిగా సందడిగా కనిపిస్తుంటుంది.

అలాంటి చోట వింత పాము కళేబరం కనిపించింది. సముద్రంలో అరుదుగా కనిపించే ఈ పామును నలపాముగా పిలుస్తారట. ఈ కళేబరం విషయం తెలిసి అక్కడకు చేరుకున్న మత్స్యశాఖ అధికారులు దీనిని నల పాము అంటారని తెలిపారు. మత్స్యకారుల వలకు చిక్కిన ఈ నల పామును తిరిగి సముద్రంలో విడిచిపెట్టే క్రమంలో ఇది చనిపోయి ఉండొచ్చని మత్స్య శాఖ అధికారులు వివరించారు. అదే సమయంలో వలలో చిక్కుకోవడంతో భయాందోళనలకు గురై కూడా ఈ పాములు చనిపోతాయని మత్స్య శాఖ అధికారులు వివరించారు. ఈ భారీ పాము కళేబరం విషయం తెలిసి దానిని చూసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారు. గుడ్లవాని పాలెం అమ్మవార్ల ఆలయాల తీరానికి దగ్గర్లో ఉన్న ఈ కళేబరం ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

విశాఖ తీరం లో నిరంతరం ఇలాంటి వింతలు..

విశాఖ తీరంలో ఇలాంటి వింతలు నిరంతరం చోటు చేసుకుంటూనే ఉంటాయి. రకరకాల విచిత్రమైన జంతువుల ఆనవాళ్లు, వాటి కళేబరాలు దొరుకుతూనే ఉంటాయి. ఇటీవల సి హార్స్ పేరుతో ఒక చేప వింత ఆకారంలో తీరానికి చేరింది. అదే సమయంలో మరికొన్ని వింత పాములు, గతంలో మనం ఎప్పుడూ చూడని పాముల లాంటివి తీరానికి వస్తూ ఉంటాయి. అలానే ఇటీవల తీరానికి కొట్టుకు వచ్చిన ఒక చెక్క పెట్టె అందరినీ పరుగులు పెట్టించింది. అందరిలో విపరీతమైన ఆసక్తిని పెంచింది. తీరా దాన్ని రెండు ప్రొక్లైనర్లు పెట్టీ ఓపెన్ చేస్తే చెక్క దిమ్మెలు తప్ప మరేం కనపడలేదు. ఇలా నిరంతరం విశాఖ తీరంలో ఇలాంటి వింతలు కనిపిస్తూనే ఉంటాయి.

# అందమే ఆమెకు పెట్టుబడి.. గుడ్డిగా నమ్మిన అతడిని



పైన ఫొటోలో ఉన్న యువతిని చూశారుగా.. మత్తెక్కించే కళ్లతో.. ఎంతో అందంగా కనిపిస్తుంది కదా. సినిమా హీరోయిన్లకు మించి ఫోజులు ఇస్తూ.. సోషల్ మీడియాలో ఫొటోలను అప్‌లోడ్ చేస్తుంటుంది.

అక్కడితే ఆగితే బాగానే ఉంది.. కానీ కర్మ కాలి ఎవరైనా యువకులు ఆమె ఫొటోలు చూసి కామెంట్ చేశారా.. ఇక వారి పని గోవింద. తన అందాన్ని పెట్టుబడిగా పెట్టుకుని.. సదరు యువతి చేసే దందా గురించి తెలిస్తే.. భయంతో ఒణికిపోతారు. తాజాగా ఓ యువకుడు ఇలానే సదరు యువతిని చూసి మనసు పారేసుకున్నాడు. ఆమెను గుడ్డిగా నమ్మాడు. ఫలితం జైల్లో ఊచలు లెక్కబెడుతున్నాడు. ఇంతకు ఏం జరిగింది.. ఆమె అతడిని ఎలా మోసం చేసింది అంటే..

సదరు యువతిది మన దేశం కాదు. పాకిస్తాన్ యువతి. మ్యాటర్ అర్థం అయ్యింది కదా.. అవును హనీ ట్రాపింగ్‌కు పాల్పడింది. అందంతో వలపు వల విసిరి.. సదరు యువకుడి దగ్గర నుంచి దేశ భద్రతకు సంబంధించిన సమాచారాన్ని రాబట్టింది. ఇంతకు ఆమె చేతిలో మోసపోయిన వ్యక్తి ఎవరూ అంటే.. ఆర్మీ క్యాంటీన్‌లో పని చేస్తున్న విక్రమ్ సింగ్(31). ఈ మాయలేడి వలలో చిక్కుకున్న యువకుడు దేశ భద్రతకు సంబంధించిన సమాచారాన్ని లీక్ చేశాడు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన రాజస్థాన్‌లోని ఆర్మీ క్యాంటీన్‌లో వెలుగు చూసింది. విక్రమ్ సింగ్ సదరు పాకిస్తాన్ యువతి పన్నిన హనీట్రాప్‌లో పడిపోయినట్లు పోలీసులు గుర్తించారు. సామాజిక మీడియా ద్వారా వీరిద్దరికి పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత విక్రమ్ సింగ్.. పాక్ మహిళా ఏజెంట్లతో వ్యూహాత్మకంగా ముఖ్యమైన సమాచారాన్ని పంచుకుంటున్నాడని రాజస్తాన్ పోలీసు నిఘా విభాగం వెల్లడించింది. ఐఎస్ఐ కోసం గూఢచర్యం చేసినట్లుగా విక్రమ్ సింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

విక్రమ్ సింగ్ బికనీర్‌లోని దుంగార్‌ఘర్ ప్రాంతంలో ఉండేవాడు. చాలా ఏళ్లుగా అతడు బికనీర్ మహాజన్ ప్రాంతంలో ఆర్మీ క్యాంటీన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఇక గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో ఐఎస్ఐ కార్యకలాపాలపై నిఘా ఉంచినట్లు పోలీసు ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ జనరల్ సంజయ్ అగర్వాల్ తెలిపారు. ఈ నిఘా ఆపరేషన్‌లో విక్రమ్ సింగ్ సోషల్ మీడియా ద్వారా పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ హ్యాండ్లర్‌లతో నిరంతరం కమ్యూనికేషన్ జరుపుతున్నట్లు వారు గుర్తించారు. విక్రమ్ సింగ్ కార్యకలాపాలను ట్రాక్ చేస్తున్న నిఘా బృందం అతను హనీట్రాప్‌లో పడి.. ముఖ్యమైన సమాచారాన్ని పాకిస్తాన్ వారికి చేరవేస్తున్నట్లు గుర్తించారు.

అగర్వాల్ మాట్లాడుతూ.. ఐఎస్ఐతో సంబంధం ఉన్న అనిత అనే మహిళతో విక్రమ్‌కు ఏడాది క్రితం పరిచయం ఏర్పడిందని తెలిపారు. ఈ పాకిస్తానీ ఏజెంట్ ఆదేశాల ప్రకారం.. విక్రమ్ ఆర్మీ ప్రాంతాలకు సంబంధించిన ఫోటోగ్రాఫ్‌లు, లొకేషన్‌లు, నిషేధిత ప్రాంతాల వీడియోలు, అలాగే యూనిట్‌లు, అధికారులకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా చేరవేసినట్లు అధికారులు గుర్తించారు.

# అడ్డంగా బుక్కయిన జగన్



డైనమిక్ బ్యూరో: ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో రాజకీయ వేడి రోజురోజుకు ఎక్కువ అవుతోంది. సీఎం జగన్ కుప్పంలో వదిలిన నీళ్లపై బటన్ నొక్కి అడ్డంగా బుక్కైన జగన్ అంటూ..

సోషల్ మీడియా వేదికగా టీడీపీ ఓ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో జగన్ కుప్పంలో ఉదయం నీళ్లు వదిలాడని, సాయంత్రానికి జగన్ వదిలిన నీళ్లు మాయం అయ్యాయని, తెల్లారక జగన్ నీళ్లు వదలడం కోసం వేసిన సెట్టు కూడా తీసేశారని చెబుతూ.. ఈ క్లిప్పింగులను ఓ సినిమా సన్నివేశానికి జత చేసి పోస్టు చేశారు.

అంతే ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనికి కుప్పంలో ఉత్తుత్తి బటన్ నొక్కి అడ్డంగా బుక్కయిన జగన్ వెూసపు రెడ్డి, నిన్న హంద్రీనీవా కాలువ ద్వారా నీళ్లు వదులుతున్నట్లు బటన్ నొక్కాడని, నేడు కాలువ గేట్లు కూడా తీసేశారు. నీళ్లేవి జగన్! అని అడుగుతున్న కుప్పం జనానికి ఏం సమాధానం చెబుతాడో? అని రాసుకొచ్చారు.

కాగా సీఎం జగన్ కుప్పంలో బటన్ నొక్కి హంద్రీనీవా నీళ్లు విడుదల చేయగా, అవి సాయంత్రానికి రాకుండా పోయాయి. అంతేగాక ఇవ్వాళ ఉదయం ఆ కాలువకు సంబందించిన గేట్లను తీసి, లారీలో తరిలించారు.

# రాష్ట్రంలో 10 ఫార్మా విలేజ్‌లు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
## బయోఏషియా-2024 సదస్సు ప్రారంభం
## త్వరలో జీనోమ్ వ్యాలీ రెండో దశ
## కంపెనీలకు సంపూర్ణ సహకారం అందిస్తామన్న సీఎం




హైదరాబాద్, ఫిబ్రవరి 28: రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. 21వ బయోఏషియా-2024 వార్షిక సదస్సును మంగళవారం హెచ్ఐసీసీలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుమారు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో తెలంగాణ వ్యాప్తంగా 10 ఫార్మా విలేజ్‌ల ఏర్పాటు ప్రక్రియ ఇప్పటికే మొదలైందని చెప్పారు.

దీంతో మౌలిక సదుపాయాలతోపాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. అంతేగాక 5 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే రూ.2,000 కోట్ల పెట్టుబడితో 300 ఎకరాల్లో త్వరలో జీనోమ్ వ్యాలీ రెండో దశను ప్రారంభించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కంపెనీలను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చేవారికి ప్రభుత్వం నుంచి అన్నిరకాల సహాయ, సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ముందుగా 3 జిల్లాల్లో..

వికారాబాద్, మెదక్, నల్గొండ జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా విలేజ్‌లను తొలుత ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరయ్యే రీతిలోనే వీటిని తెస్తున్నట్టు చెప్పారు. ఇక ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక సందర్భంగా రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చినట్టు గుర్తుచేశారు. ఈ క్రమంలోనే హైదరాబాదీ సంస్థలతో ఆయా దేశాల కంపెనీలు జట్టు కడుతుండటం, నగరంలో వివిధ పెట్టుబడులకు దిగుతుండటంపట్ల సంతోషం వ్యక్తం చేశారు.

హైదరాబాద్ నుంచే భరోసా..

కోవిడ్ అనంతరం ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యానికి సంబంధించిన ఆందోళనలున్న పరిస్థితుల్లో హైదరాబాద్ వేదికగా జరుగుతున్న బయోఏషియా సదస్సు ప్రాధాన్యత సంతరించుకున్నదని పేర్కొన్నారు. అయితే కరోనా ప్రపంచానికి భయాన్ని కల్పిస్తే, హైదరాబాద్ నమ్మకాన్ని కల్పించిందన్నారు. ఆరోగ్య సమస్యలనేవి మానవాళి మొత్తానికి ఒకేలా ఉంటాయన్న ఆయన.. వాటి పరిష్కారానికి అంతా కలిసికట్టుగా కృషి చేయాల్సిన ఆవశ్యకతను కోవిడ్ చాటిచెప్పిందన్నారు.

హైదరాబాద్ నేడు లైఫ్‌సైన్సెస్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా ఎదిగిందని, కోవిడ్ కారణంగా ప్రపంచమంతా భయంతో అతలాకుతలమైన సందర్భంలో మూడు వ్యాక్సిన్లలో ఒకటి ప్రపంచానికి నగరంలోని సంస్థే అందించిందని గుర్తుచేశారు. గత రెండు దశాబ్దాలుగా బయోఏషియా సదస్సు ఫార్మా, జీవశాస్త్రాల రంగం అభివృద్ధికి తోడ్పడుతూ మొత్తం ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని కొనియాడారు. ఐటీ, సాఫ్ట్‌వేర్, రిసెర్చ్, స్టార్టప్స్‌కూ హైదరాబాద్ క్యాపిటల్‌గా మారిందన్నారు. విధానాలు, మౌలిక సదుపాయాలపరంగా పరిశ్రమకు సహకరించేందుకు, ఇందుకు అవసరమైన ఎకోసిస్టంను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని సీఎం భరోసా ఇచ్చారు.

ఎంఎస్ఎంఈలకు ప్రాధాన్యత

తమ ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)లకు అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇవి స్టార్టప్స్‌కు, బడా కార్పొరేట్ కంపెనీలకు మధ్య వారధిగా ఉంటాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫార్మా రంగంలోని సమస్యలను తెలుసుకునేందుకు ఇటీవలే తాను ఆ రంగానికి చెందిన ప్రముఖులతో సమావేశమైనట్టు ప్రభుత్వపరంగా వీలైనంత సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు వారికి భరోసా కల్పించామని తెలిపారు.

కాగా, నోబెల్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ గ్రెగ్ ఎల్ సెమెంజాకు జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్స్ అవార్డు-2024ను సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రదానం చేశారు.

# అధిక పెన్షన్ కల భగ్నం?

ఈపీఎఫ్‌వో కొత్త మెలిక

నిబంధనల మార్పుతో 40 శాతం వరకు తగ్గనున్న పింఛన్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: అధిక పెన్షన్ ఆశిస్తున్న ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) గట్టి షాక్ ఇచ్చేలా నిబంధనల్లో మార్పు చేసున్నదన్న వార్తలు తాజాగా వెలువడుతున్నాయి. నిర్దేశిత పరిమితికి మించిన జీతంపై పీఎఫ్ చెల్లించే ఈపీఎస్-95 సభ్యులకు అధిక పెన్షన్‌ను వర్తింపచేయాలంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి సంవత్సరంన్నర కావొస్తున్నా, ఈపీఎఫ్‌వో అనేక ఆప్షన్స్‌ను అప్పుడప్పుడూ ప్రకటిస్తూ తాత్సారం చేసింది.

అన్ని తతంగాల్ని పూర్తిచేసినట్టుగా ఈ జనవరి తొలినాళ్లలోనే సంస్థ సంకేతాలివ్వడంతో అధిక పెన్షన్ కల ఇక నెరవేరుతుందన్న తరుణంలో పెన్షన్ కాలిక్యులేషన్‌కు కొత్త విధానాన్ని తెస్తున్నట్లు వార్త. ఇందుకు సంబంధించి ఈపీఎఫ్‌వో ఎటువంటి సర్క్యులర్‌నూ జారీచేయనప్పటికీ, వివిధ ప్రాంతాల్లోని తమ కార్యాలయాలకు కొత్త క్యాలిక్యులేషన్ విధానాన్ని తెలియపర్చినట్టు సమాచారం. తాజా రూల్ ప్రకారం ప్రొరాటా ప్రాతిపదికన పెన్షన్ ఎంత ఇవ్వాలన్నది నిర్ణయిస్తారు. దీంతో అధిక పెన్షన్‌కు అర్హులైనవారికి వచ్చే పెన్షన్ 30 శాతం నుంచి 40 శాతం వరకూ తగ్గుతుందని అంచనా.

సర్వీసు కాలం రెండు భాగాలుగా విభజన

వివిధ ప్రాంతాల్లోని కార్యలయాలకు ఈపీఎఫ్‌వో నుంచి వచ్చిన సమాచారం ప్రకారం అధిక పెన్షన్ కోరుకుంటున్న ఉద్యోగి సర్వీసు కాలాన్ని రెండు భాగాలుగా విభజిస్తారని ఎకనామిక్ లా ప్రాక్టీస్ సంస్థలోని లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రాక్టీస్ హెడ్ పీవీ మూర్తి చెప్పారు. కొత్తగా విడుదల చేసినట్టు చెపుతున్న విధానం కింద వీరి సర్వీసు కాలాన్ని రెండు భాగాలుగా విభజించి, సగటు పెన్షన్‌బుల్ సేలరీని లెక్కిస్తారు. ఈపీఎస్-95 అమలులోకి వచ్చిన తేదీ 16.11.95 నుంచి 31.08.2014 వరకూ తొలిభాగంకాగా, 01.09.2014 నుంచి రిటైర్ అయ్యేంతవరకూ రెండో భాగంగా చూస్తారని మూర్తి వివరించారు. ప్రథమ భాగంలోని చివరి 60 నెలల సగటు జీతాన్ని పెన్షన్ లెక్కింపునకు పరిగణనలోకి తీసుకుంటారు. ద్వితీయ భాగంలో చివరి 60 నెలల సగటు జీతం లేదా 01.09.2014 నుంచి పదవీ విరమణ చేసిన తేదీ (31.08.2019లోపు రిటైర్‌మెంట్)వరకూ సగటు నెల జీతాన్ని లెక్కలోకి తీసుకుంటారు. దీని ప్రకారం ప్రొరాటాగా రెండు భాగాలుగా పెన్షన్ విభజించి చెల్లిస్తారు. అయితే ఈ ప్రొరాటా పెన్షన్ గణనను ఈపీఎఫ్‌వో అధికారికంగా ధృవీకరించలేదని, దానిని వివరించే సర్క్యులర్ ఏదీ జారీకాలేదని లా ప్రాక్టీసింగ్ సంస్థ కరంజవాలా అండ్ కో పార్ట్నర్ మన్‌మీత్ కౌర్ తెలిపారు.

ఎందుకు తగ్గుతుంది?

ప్రొరాటా ప్రాతిపదికన కొత్త క్యాలిక్యులేషన్ రూల్ ప్రకారం అర్హులైనవారికి వచ్చే పెన్షన్ గణనీయంగా తగ్గనుంది. ఎందుకంటే 2014 సెప్టెంబర్‌కు ముందుకాలంలో వేతనాలు ఇప్పటితో పోలిస్తే బాగా తక్కువ. అంటే తొలిభాగం 60 నెలల సగటు జీతానికి తగినట్టు అప్పటి పెన్షన్‌ను గణిస్తారు. మలిభాగం సగటుతో మరో పెన్షన్‌ను గణించి, రెండింటి సగటుతో తుది పెన్షన్ లెక్కింపు జరుగుతుంది. దీంతో మొత్తంగా వచ్చే పెన్షన్ తగ్గిపోతుంది.

ఈపీఎఫ్‌వో ఇప్పటికే ప్రకటించిన విధానం ప్రకారం సర్వీసులో చివరి 60 రోజుల సగటు వేతనం ఆధారంగానే పెన్షన్ లెక్కింపు జరుగుతుంది. కానీ ఈపీఎఫ్‌వో కొత్త విధానాన్ని అవలంబిస్తే 30 శాతం నుంచి 40 శాతం తగ్గుతుందని, ఇది సుప్రీంకోర్టు తీర్పు స్ఫూర్తికి విరుద్ధమని పీవీ మూర్తి చెప్పారు. ఈపీఎఫ్‌వో పెన్షన్ కాలిక్యులేషన్ రూల్ మార్చడం ద్వారా పెన్షన్ చెల్లింపు మొత్తాన్ని తగ్గించాలన్న లక్ష్యమే కన్పిస్తున్నదన్నారు. ఈ కొత్త మెథడాలజీని ఈపీఎఫ్‌వో నోటీఫై చేసినట్టయితే రిటైరీలు సుప్రీంకోర్టులో సవాలు చేయవచ్చని మన్‌మీత్ కౌర్ సూచించారు.

# ఆండ్రాయిడ్‌లో రాబోయే ఇంట్రస్టింగ్ ఫీచర్లివే



రీసెంట్‌గా బార్సిలోనాలో జరిగిన 'మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ (ఎండబ్ల్యూసీ)' ఈవెంట్‌లో గూగుల్.. ఆండ్రాయిడ్ ఓఎస్‌కు సంబంధించి కొన్ని కొత్త అప్‌డేట్స్‌ను ప్రకటించింది.

ఆండ్రాయిడ్ యూజర్లకు త్వరలో కొన్ని ఇంట్రెస్టింగ్ ఫీచర్లను పరిచయం చేయనున్నట్టు గూగుల్ పేర్కొంది. ఆ ఫీచర్ల వివరాల్లోకి వెళ్తే..

రాబోయే ఆండ్రాయిడ్ వెర్షన్‌లో గూగుల్ తమ ఏఐ టూల్‌ను ఇంటిగ్రేట్ చేయనుంది. గూగుల్ డెవలప్ చేసిన జెమినీ టూల్ ఆండ్రాయిడ్ యూజర్లకు అందుబాటులోకి రానుంది. గూగుల్ మెసేజెస్‌కి ఈ టూల్ లింక్ చేశారు. అంటే ఏదైనా విషయాన్ని టెక్ట్స్ ఫార్మాట్‌లో టైప్ చేసి.. ఫొటోలు, వీడియోల రూపంలో కన్వర్ట్ చేసి మెసేజ్‌లు పంపొచ్చు.

రాబోయే ఆండ్రాయిడ్ వెర్షన్‌లో గూగుల్ డాక్స్‌ను మరింత బెటర్‌గా ఉపయోగించుకోవచ్చు. గూగుల్ డాక్స్‌లో చేతిరాత ద్వారా చిన్నచిన్న ఇన్‌పుట్స్ ఇస్తూ పూర్తి డాక్యుమెంట్‌ను రెడీ చేయొచ్చు. ఇంగ్లిష్ రైటింగ్ రాని వాళ్లు కూడా మెరుగైన డాక్యుమెంట్స్ క్రియేట్ చేయొచ్చు.

స్మార్ట్ ఫోన్‌ను కారుకి కనెక్ట్ చేసినప్పుడు వచ్చే ఇబ్బందులను సరిచేస్తూ గూగుల్ కొన్ని ఫీచర్లను యాడ్ చేయనుంది. ఇందులో భాగంగా స్మార్ట్ ఫోన్‌ను కారుకి కనెక్ట్ చేసినప్పుడు ఏదైనా మెసేజ్ వస్తే డ్రైవింగ్‌కు డిస్టర్బెన్స్ అవ్వకుండా ఆటో రిప్లై లేదా ప్రీజనరేటెడ్ రిప్లైల వంటివి పంపొచ్చు. ప్రయాణాల్లో ఫోన్ వాడకం వల్ల కలిగే ప్రమాదాలను అరికట్టేందుకు గూగుల్ కొన్ని ఏఐ బేస్డ్ టూల్స్‌ను డెవలప్ చేసింది.

ఇకపోతే అంధుల కోసం గూగుల్ మరిన్ని యాక్సెసబిలిటీ ఫీఛర్లను జత చేయనుంది. వారికోసం గూగుల్ 'లుక్అవుట్' పేరుతో కొత్త టూల్‌ను తీసుకురానుంది. ఈ ఫీచర్ సాయంతో ఏదైనా ప్లేస్‌కు వెళ్లినప్పుడు అక్కడి ప్రదేశాల వివరాలు, డైరెక్షన్ల వంటివి వాయిస్ ఓవర్ రూపంలో విని తెలుసుకోవచ్చు.

వీటితోపాటు లాక్ స్క్రీన్ నుంచి స్పాటిఫై వంటి మ్యూజిక్ యాప్స్‌ను ఆపరేట్ చేయడం వంటి ఫీచర్లు, కొన్ని ఇతర సెక్యూరిటీ ఫీచర్లను తీసుకురానుంది.

# చాట్ జీపీటీకి పోటీగా 'కృత్రిమ్ ఏఐ'.. ఓలా నుంచి
## పూర్తి దేశీయ సాంకేతికతతో..




ప్రస్తుతం అంతా కృత్రిమ మేధ(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) ట్రెండ్ నడుస్తోంది. ఒక పక్క ఓపెన్ ఏఐ చాట్ జీపీటీ, మరోపక్క గూగుల్ జెమినీ పోటా పోటీగా పనిచేస్తున్నాయి.

అనేక రకాల ఏఐ టూల్స్ ను తీసుకొస్తూ వినియోగదారులకు అద్భుతమైన అనుభవాన్ని అందిస్తున్నాయి. అన్ని రంగాల్లో దీని వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలో ఓలా నుంచి ఓ కీలక అప్ డేట్ వచ్చింది. కృత్రిమ్ ఏఐ పేరుతో ఓ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన ఇంటర్ ఫేస్ తీసుకొచ్చినట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని ఓలా సీఈఓ భవిష్ అగర్వాల్ తన సోషల్ మీడియాలో వేదిక అయిన ఎక్స్ లో పేర్కొన్నారు. వాస్తవానికి 2023 డిసెంబర్లోనే ఈ కృత్రిమ్ ఏఐ మోడల్ గురించి ఆయన వివరించారు. లార్జ్ లాంగ్వేజ్ మోడల్(ఎల్ఎల్ఎం)గా ఇది రానుందని హింట్ ఇచ్చారు. ఆ విధంగా ఇప్పుడు దీనిని కృత్రిమ్ ఏఐ చాట్ బోట్ గా ఆవిష్కరించారు. ఇది ఇండియన్ ఆరిజన్ ఎల్ఎల్ఎం అని పేర్కొన్నారు. అంతేకాక ఈ చాట్ బాట్ పబ్లిక్ వినియోగానికి అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించారు. ఇది ఓపెన్ ఏఐ చాట్ జీపీటీ, గూగుల్ జెమినీలకు గట్టి పోటీనిచ్చే అవకాశం ఉంది.

ఏయే భాషల్లో అంటే..

కృత్రిమ్ ఏఐ రెండు వెర్షన్లలో వస్తుంది. కృత్రిమ్, కృత్రిమ్ ప్రో. కృత్రిమ్ వెర్షన్ 22 భారతీయ భాషలను అర్థం చేసుకోగలదు. హిందీ, తమిళ్, బెంగాలి, మరాఠీ, కన్నడ, గుజరాతి, హింగ్లిష్, స్టాండర్డ్ ఇంగ్లిష్ వంటివి లిస్ట్ లో ఉన్నాయి.

ఎలా వినియోగించాలి..


ప్రస్తుతం వినియోగదారులు భారతీయ ఫోన్ నంబర్‌ని ఉపయోగించి సైన్ అప్ చేయవలసి ఉంది. ముందుగా chat.olakrutrim.com వెబ్‌సైట్‌కి వెళ్లి, మీ ఫోన్ నంబర్‌ని ఉపయోగించి సేవ కోసం సైన్ అప్ చేయండి. మీ ఫోన్ నంబర్ నుంచి ఓటీపీ వస్తుంది. దానిని ఎంటర్ చేసి సబ్మిట్ చేయండి. ఆ తర్వాత మీరు ఉపయోగించాలనుకుంటున్న భాషను ఎంచుకోండి. ఆ తర్వాత మీరు అడగాలనుకుంటున్న ప్రశ్నను చాట్ బాట్ ను అడగొచ్చు. దానికి సమాధానాలు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ నుంచి వస్తాయి.

ఈ కృత్రిమ్ వెబ్ సైట్ ఓపెన్ ఏఐ చాట్ జీపీటీ, జెమినీ లను పోలి ఉంటుంది. మీరు అడిగిన ప్రశ్నకు రెస్పాన్స్ వచ్చిన తర్వాత మీరు దానిపై కామెంట్ చేయొచ్చు. లైక్ లేదా డిస్ లైక్ చేయొచ్చు. వినియోగదారుడు సంతృప్తి చెందలేదని కృత్రిమ్ గ్రహించి తన రెస్పాన్స్ ను రిక్రియేట్ చేసుకుంటుందని కంపెనీ ప్రకటించింది. వెబ్ సైట్ ఎడమ చేతి వైపునా చాట్ బాట్ తో మాట్లడినదంతా రికార్డు అయ్యి ఉంటుంది. ఈ హిస్టరీని డిలీట్ చేసే ఆప్షన్ ప్రస్తుతానికి లేదు.

ఉపయోగాలు ఏంటి..

ఈ కృత్రిమ్ ఏఐ ద్వారా కోడ్లు రాయొచ్చు, ఫుడ్ రెసిపీలను పొందొచ్చు, ఆర్టికల్స్ పొందొచ్చు, ట్రావెల్ ప్లానింగ్ వంటివి సులభంగా పొందొచ్చు. గుర్తుంచుకోవాల్సిన ఒక విషయం ఏమిటంటే, కృత్రిమ్ ఇప్పటికీ బీటా వెర్షన్ మాత్రమే అందుబాటులో ఉంది. కాబట్టి సెప్టెంబర్ 2021 తర్వాత సమాచారానికి పరిమితం చేసింది. కాబట్టి మీరు వాస్తవాలను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేసుకోవాల్సి ఉంటుంది.

# యూఏఈకి చెందిన ముగ్గురు ఇంజనీర్ల
## అద్భుతం..ఖర్జూరంతో విద్యుత్



నాచురల్ స్వీట్ పండులో కర్జూరం ఒకటి. ఖర్జూర పండ్లు ఇష్టపడని వారు ఉండరు. గ్రామీణ ప్రాంతాల్లో అయితే నేరుగా చెట్ల నుంచి ఖర్జూర పండ్లను సేకరించి తింటారు. ఇక పట్టణ, నగరాల్లో ప్రజలు కొనుగోలు చేసి తింటారు. చాలా మంది తమ రోజువారీ ఆహారంలో ఖర్జురను తప్పక తింటారు. ఖర్జూర పండును తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. అలాంటి ఖర్జూరం సాయంతో యూఏఈకి చెందిన ముగ్గురు ఇంజనీర్లు అద్భుతం చేశారు. ఖర్జూరం నుంచి విద్యుత్ తయారు చేశారు. ఎమిరాటీ ఇంజనీర్లు, కళాకారుల బృందం విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి సాంప్రదాయ ఖర్జూరాలను వాడారు. ఈ ప్రయోగం ఎవరు ఎలా చేశారో తెలుసుకుందాం. ఈ ఆవిష్కరణ ఘనత ముగ్గురు వ్యక్తులకు చెందుతుంది. వారి పేర్లు డాక్టర్ అల్ అత్తార్, ఒమర్ అల్ హమ్మదీ, మొహమ్మద్ అల్ హమ్మదీ. ముగ్గురూ మజ్దూల్ ఖర్జూరాలను ఉపయోగించారు. ఈ ఖర్జూరం ప్రత్యేకత ఏమిటంటే ఇది పరిమాణంలో చిన్నది. రాగి పలకలను గట్టిగా పట్టుకోగలదు. ఈ ప్రక్రియ ఉద్దేశ్యం ఖర్జూరంలో ఉండే సహజ చక్కెరను సహజ శక్తిగా మార్చడం. డాక్టర్ అల్ అత్తార్, ఒమర్ అల్ హమ్మదీ, మహమ్మద్ అల్ హమ్మదీ ఖర్జూరంలో రాగి పలకలను పొందుపరిచారు. వీటిని వాహక లోహపు తీగతో అనుసంధానించారు. మోడల్ కోసం 20 ఖర్జూరాలు వాడారు.మెటల్ వైర్లు సర్క్యూట్‌ను పూర్తి చేస్తున్నప్పుడు రాగి ప్లేట్లు ఎలక్ట్రోడ్‌లుగా పనిచేస్తాయి. సెటప్ చిన్న మొత్తంలో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి అనుమతిస్తుంది. తన సృష్టి వెనుక ఉన్న ప్రేరణను వివరిస్తూ, స్థానిక అరబ్ సంస్కృతిలో ఖర్జూరాలకు గొప్ప ప్రాముఖ్యత ఉందని మహమ్మద్ అల్ హమాది అన్నారు. ఖర్జూరంలో దాగి ఉన్న మరికొన్ని లక్షణాలను కనుగొనే క్రమంలో ఈ ప్రయోగం చేయాలనే ఆలోచన వచ్చిందని ఆ ముగ్గురు ఇంజనీర్లు తెలిపారు. సిక్కా ఆర్ట్ అండ్ డిజైన్ ఫెస్టివల్‌లో ముగ్గురు వ్యక్తులు తమ ప్రాజెక్ట్‌లను ప్రదర్శించారు.

# యూ-ట్యూబ్‌లో సాంకేతిక లోపం..
## కంటెంట్ క్రియేటర్లూ.. యూజర్లకు ఇక్కట్లు!

గూగుల్ అనుబంధ వీడియో షేరింగ్ ప్లాట్ ఫామ్ యూ-ట్యూబ్‌లో సాంకేతిక లోపంతో మంగళవారం కంటెంట్ క్రియేటర్లకు ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో కంటెంట్ క్రియేటర్లు తమ సమస్యపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. వివిధ వెబ్ సైట్లు, సర్వీస్ స్టేటస్ విషయమై యూజర్లకు రియల్ టైం సమాచారమిచ్చే ఆన్ లైన్ ప్లాట్ ఫామ్ డౌన్ డిటెక్టర్ కూడా ఇదే సంగతి తెలిపింది. సుమారు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఈ సమస్య తలెత్తిందని వేలాది మంది కంటెంట్ క్రియేటర్లు తెలిపారు. తమ వీడియోలు అప్ లోడ్ చేసినా, రియల్ టైంలో యూజర్లకు కనిపించట్లేదంటూ ఫిర్యాదు చేశారు. మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి యూ-ట్యూబ్‌లో వీడియోలను అప్ లోడ్ చేయడంలో 80 శాతం మంది కంటెంట్ క్రియేటర్లకు సమస్యలు మొదలయ్యాయని డౌన్ డిటెక్టర్ తెలిపింది. అయితే ఈ సమస్య భారత్‌కు మాత్రమే పరిమితమా..? ప్రపంచవ్యాప్తంగా జరిగిందా.. అన్న సంగతి వెల్లడి కాలేదు. ఫీడ్, వీడియోలు, లైవ్ ప్రసారాలు రాక యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలుస్తున్నది. ఎప్పటికప్పుడు కంటెంట్ అందించే క్రియేటర్లు కూడా యూ-ట్యూబ్‌కు సర్వీస్ రిక్వెస్టులు పంపడం ఆసక్తికర పరిణామం.


# 'దిగిపోవాల్సిందే'.. సుందర్ పిచాయ్‌కు 'జెమినీ' గండం!

గూగుల్ తన బార్డ్ చాట్‌బాట్‌ని ఇటీవల జెమినీ గా పేరు మార్చింది. అట్టహాసంగా దీన్ని ప్రారంభించినప్పటికీ వరుస వైఫల్యాలు, వివాదాలతో ఈ సెర్చ్ ఇంజిన్ దిగ్గజంలో గందరగోళం చెలరేగింది. ఈ వ్యవహారం ఇప్పుడు కంపెనీ సీఈఓ సుందర్ పిచాయ్ మెడకు చుట్టుకున్నట్లు కనిపిస్తోంది.

జెమిని వివాదం నేపథ్యంలో ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ తొలగింపును ఎదుర్కోవాల్సి ఉంటుందని లేదా త్వరలో పదవీ విరమణ చేయవచ్చని అంచనా వేస్తున్నట్లు ప్రముఖ ఇన్వెస్టర్, హెలియోస్ క్యాపిటల్ వ్యవస్థాపకుడు సమీర్ అరోరా తెలిపారు. ఏఐ చాట్‌బాట్ జెమిని చుట్టూ తిరుగుతున్న వివాదాలపై ఒక యూజర్ తన అభిప్రాయాన్ని అడిగినప్పుడు అరోరా మైక్రో-బ్లాగింగ్ సైట్ 'ఎక్స్' (గతంలో ట్విటర్)లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "నా అంచనా ప్రకారం ఆయన్ను (సుందర్ పిచాయ్) తొలగించాలి లేదా ఆయనే రాజీనామా చేయాలి. ఏఐ విషయంలో ఆయన పూర్తిగా విఫలమయ్యారు. బాధ్యతలను ఇతరులకు అప్పగించాలి" అన్నారు.

ఏంటీ జెమినీ?

గూగుల్ ఇటీవల తన చాట్‌బాట్ బార్డ్‌ను జెమినీగా రీబ్రాండ్ చేసింది. గ్లోబల్ యూజర్ల కోసం ఈ కృత్రిమ మేధస్సు సాధనాన్ని అధికారికంగా ప్రారంభించింది. 230 కంటే ఎక్కువ దేశాలు, భూభాగాలలో విస్తరించి ఉన్న 40 భాషలలో యూజర్లు ఇప్పుడు జెమిని ప్రో 1.0 మోడల్‌తో ఇంటరాక్ట్ అవ్వొచ్చని టెక్ దిగ్గజం పేర్కొంది.



వివాదాలు

ప్రారంభించిన వారంలోపే జెమినీ ఏఐకి లింక్ చేసిన గూగుల్ కొత్త ఏఐ ఇమేజ్-జనరేటర్ చుట్టూ వివాదాలు తలెత్తాయి. ఏపీ నివేదిక ప్రకారం.. ఈ ఏఐ టూల్ వైఫల్యాన్ని అంగీకరిస్తూ ఫిబ్రవరి 23న గూగుల్ క్షమాపణ చెప్పింది. ఈ ఆందోళనలను పరిష్కరించడానికి చాట్‌బాట్ ఇమేజ్ జనరేషన్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. గూగుల్ సెర్చ్ ఇంజన్, ఇతర వ్యాపారాలను పర్యవేక్షిస్తున్న సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రాఘవన్ ఒక బ్లాగ్ పోస్ట్‌లో యూజర్లకు క్షమాపణలు తెలిపారు. ఇక భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురించిన ఒక ప్రశ్నకు జెమినీ ఇచ్చిన సమాధానాల్లో పక్షపాతం ఉందన్న ఆరోపణలపై ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ గూగుల్‌కు నోటీసు జారీ చేయాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**